## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana సంపుటి: 1, సంచిక: 79 volume: 1, Issue: 79 శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అధికార సంస్థ

### వెబ్ సైట్, లోగో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



(తె.రా.పో.ఫి.అ) వెబ్ సైట్, లోగో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డా. బీ.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అధికార సంస్థ (తె.రా.పో.ఫి.అ) కోసం రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్ మరియు లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం పోలీస్ వ్యవస్థలో పారదర్శకతను, ప్రజల ఫిర్యాదుల పరిష్కారాన్ని సులభతరం చేయడానికి మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంలో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, "పోలీస్ శాఖలో అవినీతి, అన్యాయాలకు వేగవంతమైన పరిష్కారం కోసం తె.రా.పో.ఫి.అ వెబ్ సైట్ కీలకమైన చర్య. ప్రజలు ఇకపై సులభంగా ఫిర్యాదులు దాఖలు చేయవచ్చు, వాటి స్థితిని ట్రాక్ చేయవచ్చు. ఈ వ్యవస్థ తెలంగాణ పోలీస్ శాఖను మరింత బలోపేతం చేస్తుంది" అని తెలిపారు. ఈ ఆవిష్కరణ ప్రభుత్వ డిజిటల్ గవర్నెన్స్ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, ప్రజల సమస్యలకు త్వరిత స్పందనను అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డి, హెూం శాఖ స్పెషల్ సీఎస్ సీ.వి. ఆనంద్, సీజీఎం డీజీ రవి గుప్త, తె.రా.పో.ఫి.అ చైర్మన్ జస్టిస్ బి. శివశంకర్ రావు మరియు ఇతర సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ వెబ్ సైట్ పోలీస్ శాఖలో అవినీతిని అరికట్టడానికి సహాయపడుతుంది" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అధికార సంస్థ (తె.రా.పో.ఫి.అ) పోలీస్ వ్యవస్థలో ఫిర్యాదులు, అన్యాయాలను పరిష్కరించేందుకు ఏర్పాటైన స్వతంత్ర సంస్థ. ఈ వెబ్ సైట్ ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు దాఖలు చేయవచ్చు, వాటి స్థితిని తెలుసుకోవచ్చు. లోగో డిజైన్ పారదర్శకత, న్యాయాన్ని సూచిస్తుంది. ఈ ఆవిష్కరణ తెలంగాణలో పోలీస్ సంస్కరణలలో భాగంగా జరిగింది. ప్రభుత్వం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సేవలను మెరుగుపరుస్తోంది. తె.రా.పో.ఫి.అ చైర్మన్ జస్టిస్ శివశంకర్ రావు, "ఈ వెబ్ సైట్ ప్రజలు, పోలీసుల మధ్య విశ్వాసాన్ని పెంచుతుంది" అని తెలిపారు. వెబ్ సైట్ వివరాలు: తె.రా.పో.ఫి.అ వెబ్ సైట్ త్వరలో అందుబాటులోకి వస్తుంది. ఇందులో ఫిర్యాదు దాఖలు, స్థితి ట్రాకింగ్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఇది పోలీస్ శాఖలో అవినీతి నిర్మూలనకు దోహదపడుతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యం, రాజస్వం, క్రీడల రంగాల్లో డిజిటల్ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ తె.రా.పో.ఫి.అ ఆవిష్కరణ ఆ శ్రేణిలో భాగం. ఈ కార్యక్రమం తెలంగాణ పోలీస్ వ్యవస్థలో సంస్కరణలకు కొత్త ఊపు ఇస్తోంది. ప్రజలు ఈ వెబ్ సైట్‌పై ఆసక్తి చూపుతున్నారు. మరిన్ని వివరాలకు తె.రా.పో.ఫి.అ అధికారిక వెబ్ సైట్‌ను సందర్శించవచ్చు.

## హరీశ్ రావు చొరవతో గల్ఫ్ కార్మికులకు స్వదేశ మార్గం

– జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మందికి తెలంగాణకు తిరుగు అవకాశం...



జోర్డాన్‌లో చిక్కుకుని సహాయం కోసం ఎదురు చూస్తున్న తెలంగాణకు చెందిన 12 మంది గల్ఫ్ కార్మికుల ప్రాణాధారంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నిలిచారు. "మేము ఇక్కడ బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నాం, దయచేసి మమ్మల్ని స్వదేశానికి రప్పించండి" అని వాట్సప్ ద్వారా పంపిన సందేశానికి స్పందించిన ఆయన, వెంటనే చర్యలు చేపట్టారు. బతుకుబండిని నెట్టుకోవడానికి కుటుంబాల కోసం గల్ఫ్ వెళ్లిన ఈ కార్మికులకు తిరిగి స్వగ్రామం చేరుకునే మార్గం కనపడకపోవడంతో ఆర్తిగా సహాయం కోరారు. వారి గోడును విని హరీశ్ రావు వ్యక్తిగతంగా వ్యవహారంలో జోక్యం చేసుకోవడం పరిస్థితిని మార్చేసింది. కేసీఆర్ సూచనలపై స్పందించిన హరీశ్ రావు, మొదట కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి తన కార్యాలయాన్ని అప్రమత్తం చేశారు. సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి ద్వారా విదేశాంగ శాఖ అధికారులతో కూడా చర్చలు జరిపించారు. టికెట్ బుకింగ్ ప్రక్రియ పూర్తవడంతో, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన 12 మంది మరో వారం రోజుల్లో తెలంగాణ గడ్డపై అడుగు పెట్టనున్నారు. ప్రభుత్వంలో లేకపోయినా, ప్రజలకు అండగా నిలబడగల సామర్థ్యం ఉంటే అధికారమేంటి, ప్రతిపక్షమేంటి అన్న తేడా లేదని ఈ చర్యతో చూపించారు. కుటుంబ సభ్యులను ఎంతో కాలం తర్వాత చూడబోతున్నామని గల్ఫ్ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, తెలంగాణలోని వారి కుటుంబాల్లో కొత్త వెలుగు నిండింది. ఈ సహాయానికి హరీశ్ రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు చెబుతున్నారు.

## ప్రతి భారతీయుని శ్రేయస్సు కోసం మోదీ ప్రార్థనలు

– రూ. 13,430 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం...



ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి. ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు. అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు.

## బీసీ బంద్‌కు కాంగ్రెస్ మద్దతు

– కొండా సురేఖపై మాట్లాడతానన్న మహేశ్ కుమార్ గౌడ్...

అక్టోబర్ 18న బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గాంధీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సమావేశమై స్పందించారు. బీసీ రిజర్వేషన్లపై తమ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేదిలేదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో కుల సర్వేలకు ఆద్యుడు రాహుల్ గాంధీనే అని పేర్కొంటూ, ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. అసెంబ్లీలో బీసీ బిల్లును మద్దతు చేసిన బీజేపీ బయట మాత్రం అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఈ బంద్ ద్వారా కేంద్రానికి సందేశం వెళ్లాలని రాష్ట్రంలోని ప్రతి బీసీ ఈ నిరసనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఆయన స్పందిస్తూ, ఆమెతో స్వయంగా మాట్లాడతానని, ఇది కేవలం కమ్యూనికేషన్ లోపం మాత్రమేనని, సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ తీసుకున్న ఈ ధోరణి, రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి బీసీ వర్గాల ప్రాధాన్యతను స్పష్టంగా చూపిస్తోంది. బీసీ ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టిన కాంగ్రెస్, రాహుల్ గాంధీ కుల సర్వే నినాదాన్ని తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ ముందుకు తెచ్చే యత్నం చేస్తోంది. బంద్‌కు బహిరంగ మద్దతు ప్రకటించడం ద్వారా బీసీ సంఘాల భావోద్వేగాలకు దగ్గరయ్యే ప్రయత్నం కనిపిస్తోంది. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్‌పై మహేశ్ కుమార్ గౌడ్ చేసిన విమర్శలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అసెంబ్లీలో మద్దతు పలికి బయట స్టాండ్ మారడం ద్వంద్వ వైఖరేనని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రిజర్వేషన్ల అంశంపై న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించడం ద్వారా బీసీ వర్గాలతో పోరాట యజ్ఞంలో తాము ముందుండబోతున్నామని సంకేతం ఇస్తోంది. కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించిన తీరు కూడా గమనించదగ్గది. నేరుగా విరోధంలోకి కాకుండా మాట్లాడి సమస్యను పరిష్కరించాలనే సంకేతం ఇస్తూ, పార్టీ అంతర్గత విభేదాలను నియంత్రించే ప్రయత్నం మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల్లో కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో అంతర్గత సంక్షోభం పెరగకుండా, బీసీ అజెండాను ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ ప్రయత్నం సాగుతున్నట్టుగా అర్థమవుతోంది.

## కేబినెట్ మీటింగ్‌కు దూరంగా నిలిచిన కొండా సురేఖ



తెలంగాణ సచివాలయంలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనేక కీలక అంశాలపై చర్చకు వేదికైంది. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్ఎల్‌బీసీ పనుల ప్రారంభం, కాళేశ్వరం రీడిజైన్ ప్రాజెక్టు, అభివృద్ధి పథకాలపై వేగవంతమైన నిర్ణయాలు చేపట్టే దిశగా ఈ సమావేశం జరిగింది. అయితే ఈ కీలక సమావేశానికి ఒక్క మంత్రి కొండా సురేఖ మాత్రమే గైర్హాజరుకావడం ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది. సమావేశానికి ముందు కొండా సురేఖ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను, అనంతరం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసి మాట్లాడటం అర్థాలనిస్తోంది. పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరిపిన వెంటనే కేబినెట్ మీటింగ్‌కు హాజరుకాకపోవడం ఆమె వైఖరిపై వివిధ రకాల ఊహాగానాలకు దారితీసింది. ఇది కేవలం వ్యక్తిగత కారణమా, లేదా పార్టీ విధానాలపై అసంతృప్తికి సంకేతమా అన్న ప్రశ్న చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో కొండా సురేఖ చుట్టూ వివాదాలు తగ్గడం లేదు. దానికితోడు మేడారం జాతర ఏర్పాట్ల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విభేదాలు బహిర్గతమయ్యాయి. ఈ పరిణామాల సమాహారంగా ఆమె ప్రతి అడుగు ఇప్పుడు ప్రత్యేకంగా గమనించబడుతోంది. సురేఖ పార్టీకి దూరమవుతున్నారా? లేక అంతర్గతంగా ఏదైనా చర్చలు కొనసాగుతున్నాయా అనే ప్రశ్నలపై ప్రభుత్వ వర్గాలు మౌనం పాటిస్తున్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి మహేశ్ కుమార్ గౌడ్ ఆమెతో మాట్లాడతానని చెప్పిన వ్యాఖ్యలు మరో కోణాన్ని తెరమీదకు తీసుకువస్తున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చ వేడెక్కుతున్న వేళ, కొండా సురేఖ వంటి ప్రముఖ నేతల వైఖరి కాంగ్రెస్‌కు వ్యూహాత్మకంగా కీలకం. ఆమె హాజరు లేకపోవడం తాత్కాలిక పరిణామమా, లేక లోతైన అసంతృప్తి సంకేతమా అన్నది రాబోయే రోజులలో స్పష్టంకానుంది.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు గట్టి నిర్ణయం




– రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించరాదు...

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను పెంచాలన్న తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బకు గురయ్యాయి. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా చెప్పింది, రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించరాదు. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అవసరమైతే పాత రిజర్వేషన్ల విధానాన్ని అనుసరించుకునినే ఎన్నికలు జరగవచ్చని కోర్టు సూచించింది. వివరాల్లోకి వెళితే, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు గతంలో స్టే ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ధర్మాసనం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా నేతృత్వంలో విచారణ జరిపింది. ప్రభుత్వ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. వారు రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే నిర్వహించి శాస్త్రీయంగా రిజర్వేషన్లను పెంచాలని, అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని కోర్టుకు వివరించారు.

## పదో తరగతి పాస్ మార్కులు

### తగ్గించిన కర్ణాటక ప్రభుత్వం




పదో తరగతి విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పబ్లిక్ పరీక్షలో పాస్ మార్కులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ప్రతీ సబ్జెక్ట్ లో 33 మార్కులు తెచ్చుకుంటే పాస్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటీ అరా మార్కులతో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, దీనిని నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని కర్ణాటక మంత్రి మధు బంగారప్ప పేర్కొన్నారు. కిందటేడాది వరకు పదో తరగతిలో పాస్ కావాలంటే ప్రతి సబ్జెక్ట్‌లో తప్పనిసరిగా 35 శాతం మార్కులు తెచ్చుకోవాల్సిందే. ఒకటీ అరా మార్కులతో ఫెయిలైన విద్యార్థి తిరిగి సప్లిమెంటరీ పరీక్షల కోసం వేచి ఉండాలి. ఈ గ్యాప్ లో విద్యార్థులను వారి తల్లిదండ్రులు పనికి పంపించడం, ఆడపిల్లలైతే పెళ్లి చేసి పంపించడం చేస్తున్నారని ప్రాథమిక విద్యాశాఖ మంత్రి బంగారప్ప చెప్పారు. ఆ తర్వాత పిల్లలు చదువుకు శాశ్వతంగా దూరమవుతున్నారని తెలిపారు. దీనిని తప్పించేందుకు పాస్ మార్కులను 33 కు తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం నుంచే ఈ రూల్ ను అమలు చేస్తామని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు కూడా వర్తిస్తుందని మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఎస్ఎస్ఎల్‌సీలో 33 శాతం మార్కులు పొందితే ఆ విద్యార్థులు పాస్ అయినట్లే.. ఎస్ఎస్ఎల్‌సీలో మొత్తం మార్కులు 625 కాగా దీనిలో 33 శాతం అనగా 206 మార్కులు వస్తే ఆ విద్యార్థులు ఉత్తీర్ణులవుతారని మంత్రి బంగారప్ప వివరించారు.

## పోలీసుల విధులను అడ్డగించిన వారిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ సుజిత్




**జహీరాబాద్, అక్టోబర్ 16 (మన వార్త):** రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ, విధులకు ఆటంక పరిచిన యువకులపై కేసు నమోదు చేసినట్లు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ నియోజకవర్గం హద్నూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు సాయికుమార్, మహేష్ లు న్యాల్కల్ గ్రామంలో రాత్రి గస్తీ నిర్వహిస్తున్న సమయంలో వారికి ఈ నెల 16 అర్ధరాత్రి 2 గంటల సమయంలో బీదర్‌నిజాంపేట్ రోడ్డు పై కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తూ కనిపించారు. ఇక్కడ ఏం చేస్తున్నారని పోలీసులు వారిని అడగగా, మేము ఏమైనా చేస్తాం మీరు ఎవర్రా అడగడానికి అనగా, పోలీసులు ఫోన్ రికార్డింగ్ చేయడానికి ప్రయత్నించారు. అప్పుడు మద్యం సేవిస్తున్న వారు పోలీసుల వద్ద నుండి మొబైల్ ఫోన్, లాఠీ ని లాక్కుని వారిని నెట్టివేసి, పోలీసుల విధులకు ఆటంక పరిచారు. వారి వివరాలు సేకరించి 1) మున్నూరి రాజు తండ్రి హనుమంతు, 2) చుట్లకుల శ్రీకాంత్ తండ్రి సంగన్న, గాండ్ల వినయ కుమార్ తండ్రి మహా లింగప్పగా గుర్తించారు. ఇట్టి విషయంలో ఎస్ఐ సుజిత్ కుమార్ కేసు నమోదుచేసి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా,ఉపేక్షించేది లేదని, అనవసరంగా అర్ధ రాత్రిళ్ళు బయట తిరగ వద్దని హెచ్చరించారు.

## ఐకేపీ వీఓఏల ముందస్తు అరెస్టు...




**–హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు...**

**చేగుంట అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి):**సమస్యల పరిష్కారం కోసం చలో సెర్ఫ్ హైదరాబాద్ ధర్నాకు తరలి వెళ్తారని పోలీసులు గురువారం వీఓఏ లను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్(వీఓఏ) లు చేపట్టిన చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చెయ్యడం బాధాకరమని వీఓఏ లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో కష్టపడుతున్న తమకు గౌరవ వేతనం రూ.5వేల నుండి రూ.20 వేల కి పెంచాలన్నారు.జీఓ 58 రద్దు చేయడంతో పాటు వీఓఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి ఉద్యోగికి ప్రమాద బీమా కల్పించాలని, గ్రేడింగ్ తో సంబంధం లేకుండా జీతాలను నేరుగా వ్యక్తిగత ఖాతాలలో వేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో వీఓఏలు ఆంజనేయులు,శంకర్,నవీన్ స్వామి తదితరులు ఉన్నారు.

## జాబ్ మేళా ద్వారా అనేకమంది యువతకు ఉపాధి



**భద్రాద్రి కొత్తగూడెం మన వార్త ప్రతినిధి, అక్టోబర్ 16:**మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా అనేకమంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. పదో తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదువుకున్న అభ్యర్థులు నియామకాల్లో భాగమయ్యే అవకాశం పొందుతున్నారు.ఉద్యోగం లభించిన విద్యార్థులు అవకాశాన్ని సంతోషంగా స్వీకరిస్తూ, మెరీనా పెయింట్స్ లిమిటెడ్ కంపెనీ హెచ్ ఆర్ పవన్, రామానుజన్, కే శ్రీరామ్ డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్. జి కుశయ్య సీనియర్ అసిస్టెంట్, ఎం సతీష్ కుమార్ జూనియర్ అసిస్టెంట్. యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జలమయ్య డిమాండ్




**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, (మన వార్త ప్రతినిధి) అక్టోబర్ 16:**సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జలమయ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెల 18న జరుగుతున్న రాష్ట్ర బంద్‌కు సిపిఐ పట్టణ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. జలమయ్య మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బ్రాహ్మణ పార్టీగా ప్రవర్తిస్తూ బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తున్నది అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకపోవడం ఆ కుట్రలో భాగమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు విధించిన స్టే విచారకరమని పేర్కొంటూ, బీజేపీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సమావేశం నిర్వహించి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా బంద్ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. నెల 18న జేఏసీ నిర్వహించే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ సమితి తరపున పిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కే. ఫైవ్, పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, పిడుగు శీను, వన్ టౌన్ ఏరియా కార్యదర్శి నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లాపూర్ ధర్మరాజు, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి ఎం.డి. యూసుఫ్, సహాయ కార్యదర్శి బోయిన విజయకుమార్, పోలోజు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## పండగ ఆఫర్లలో సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మునగాల అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)** పండగ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఆన్లైన్ లో షాపింగ్ చేసే మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. దీపావళి, దీపోత్సవాల సమయంలో సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి ఆర్థికంగా మోసపెడుతున్నారు. వాటి పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరగాళ్లు వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, వంటి సామాజిక మాధ్యమంల్లో నమ్మకంకాని ఆఫర్ల లింకులు పంపి, ఆ ఫైల్స్ డౌన్లోడ్ చేయించిన తర్వాత వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్ కార్డు,డెబిట్ కార్డు నంబర్లు,ఓటిపిలను దొంగలించి ఖాతాలను ఖాళీ చేస్తారన్నారు.కొందరు చిన్న మొత్తంలో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించమని చెప్పి, తర్వాత పెద్ద మొత్తాన్ని మోసగిస్తారని, పోలీసుల సూచనల ప్రకారం గుర్తు తెలియని లింకులు, ఫైల్స్ ఇన్స్టాల్ చేయవద్దని, కేవలం విశ్వసనీయ,గుర్తింపు పొందిన వెబ్ సైట్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని మండల ప్రజలకు సూచించారు.

## 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లిన మావోయిస్టు అగ్రనేత తక్కళ్లపల్లి వాసుదేవరావు



**వెంకటాపూర్ అక్టోబర్17 (రామప్ప) మన వార్త ప్రతినిధి** నర్సింగాపూర్ గ్రామం నుంచి నాలుగు దశాబ్దాల క్రితం పీపు దిల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితుడైన తక్కళ్లపల్లి వాసుదేవరావు అజ్ఞాతంలోకి వెళ్లారు. తొలుత కాకతీయ వర్సిటీ సీపీఐ (ఎంఎల్) పీపుల్స్‌వార్ అనుబంధ రాడికల్ స్టూడెంట్ యూనియన్‌కు నాయకత్వం వహించారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు.కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్‌కు(ఆర్ఎసయూ) నాయకత్వం వహిస్తూ ఆతర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులో అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. వెంకటాపూర్ పోలీసస్టేషన్‌లో 38ఏళ్ల క్రితమే తక్కళ్లపల్లి వాసుదేవరావుపై క్రైమ్ రిపోర్టు నమోదైంది. తండ్రి భిక్షపతిరావు అనారోగ్య సమస్యలతో కొన్నేళ్ల క్రితం మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. హనుమకొండ గోపాల్‌పూర్‌లో నివాసం ఉంటున్న సోదరుడు సహదేవరావు దగ్గర తల్లి సరోజన ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. వాసుదేవరావు అలియాస్ ఆశన్నను తామెప్పుడూ చూడలేదని గ్రామస్థులు తెలిపారు.

## వీ ఓ ఏ ల ముందస్తు అరెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు...




**చిన్న శంకరంపేట అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)** వివోఏ లను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో సెర్ఫ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న సందర్భంగా చిన్న శంకరంపేట మండలంలోని వీఓఏ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వివోఏల సంఘం అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ వీ ఓ ఏ ల డిమాండ్లను నెరవేర్చాలని కనీసం 20 వేల వేతనం ఇవ్వాలని జీవో నెంబర్ 58 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని,వీ ఓ ఏ ల జీతాలను గ్రామ సంఘాలతో సంబంధం లేకుండా నేరుగా ఖాతాలో జమ చేయాలని వారు కోరారు. ప్రభుత్వం వివోఏ లను ముందస్తుగా అరెస్టు చేయడం కాకుండా సమస్యలు నెరవేర్చే విధంగా చూడాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షుడు వడ్లూరి నాగరాజు, కార్యదర్శి శంకర్, శేఖర్ , ఆంజనేయులు , యాదగిరి, స్వప్న , సరిత, శశిరేఖ, మాధవి, చైతన్య, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసిన ఐడిఎస్ఎంటి లబ్ధిదారులు




**–నిరసన కారులను పోలీస్ స్టేషన్ కు తరలింపు...**

**–తోపులాటలో స్పృహ తప్పిన మహిళా...**

**జహీరాబాద్, అక్టోబర్ 16 (మన వార్త):** గత వారం రోజులుగా జరుగుతున్న ఐడిఎస్ఎంటి కాలనీ ప్లాట్ల లబ్ధిదారుల నిరసనలు గురువారం జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయానికి తాళం వేసే వరకు వెళ్ళింది. తమకు ప్లాట్లను విక్రయించిన జహీరాబాద్ పురపాలక సంఘం అధికారులే న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తూ ప్లాట్ల లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి బైఠాయించారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు నామా రవికిరణ్ గుప్తా, మహమ్మద్ తంజిం లు నాయకత్వం వహించారు. మున్సిపల్ కమిషనర్ వచ్చి ప్లాట్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలని భీష్మించుకు కూర్చున్నారు.




విషయం తెలుసుకున్న జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్, గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ లు తమ సిబ్బందితో వచ్చి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు. 158 సర్వే నంబరు లో ఇండ్ల కూల్చివేతలు నిలిపి వేయాలని, లబ్ధిదారుల ప్లాట్లకు రక్షణ కల్పించాలని నిరసనకారులు నినాదాలు చేశారు. సమస్య పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది విధులకు ఆటంకం ఏర్పడడంతో, నిరసనకారులను పోలీస్ స్టేషన్ కు తరలించండని, సిఐ శివలింగం పోలీసు లకు ఆదేశాలు ఇవ్వగా.. ప్లాట్ల లబ్ధి దారులకు నాయకత్వం వహిస్తున్న నామా రవికిరణ్ ను, తంజిం ను మిగతా వారిని పోలీసు వాహనాల్లో స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంలో పోలీసులకు నిరసనకారులకు తీవ్ర తోపులాట జరిగింది. తోపులాటలో స్పృహ తప్పిన ఓ మహిళను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## నార్సింగి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...

**నార్సింగి అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి)**

నార్సింగి మండల కేంద్రమైన స్థానిక పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తనిఖీ చేశారు, సందర్భంగా స్టేషన్ ఆవరణతో పాటు పరిశుభ్రత సిబ్బంది బ్యారెక్స్ స్టేషన్ రికార్డులను ఆయన పరిశీలించారు. సిబ్బంది కిట్టు ఆర్టికల్స్ తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు, పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని స్టేషన్కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్లో నమోదు చేయాలని ఎస్ఐ సృజనకు సూచించారు. తమకు కేటాయించిన గ్రామాలపై విలేజ్ పోలీసులకు పూర్తి అవగాహన ఉండాలని యువతతో పాటు పెద్దలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని రౌడీలను సస్పెక్ట్ వారిని తరచూ చెక్ చేసి ఆన్లైన్లో నమోదు చేయాలని, అనుమానితులను డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్స్పాట్గా గుర్తించి నిగా కట్టుదిట్టం చేయాలని సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని



సూచించారు సైబర్ నేరాల నివారణకు పాఠశాలలు కళాశాలలు పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు, విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతిరోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని తెలిపారు, బ్లూ కోర్ట్ సిబ్బంది ప్రతి పాయింట్ను తనిఖీ చేయాలని డయల్ 100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని. ఇది నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు సిబ్బంది యొక్క పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకుని ఉన్నత చదువులు చదివిస్తున్న సిబ్బందిని అభినందించారు. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా తనను కలవాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, స్థానిక ఎస్సై సృజన సిబ్బంది పాల్గొన్నారు.

## మరోసారి రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బసన్నపల్లి మల్లేశం

**– ప్రధాన కార్యదర్శిగా పటేరి రాము...**

**రామాయంపేట అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి )** టీయూడబ్ల్యూజే (ఐజేయు) రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మరోసారి బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా పటేరి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పట్టణంలోని ప్రగతి రిసార్ట్ లో టీయూడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి. శ్రీనివాస శర్మ, జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టి యు డబ్ల్యూ జిల్లా కోశాధికారి వూడెం దేవరాజు వ్యవహరించారు. ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా బొంతల సత్యనారాయణ, బల్ల యాదగిరి, కోశాధికారిగా తుజాల శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా కర్రే నరేందర్, కార్యవర్గ సభ్యులుగా తుడుం పెంటయ్య, సార్గు నర్సింలు, రామచంద్ర రెడ్డి, సర్దార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా డి.జి .శ్రీనివాస శర్మ, వూడెం దేవరాజు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన బసన్నపల్లి మల్లేశం మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా తను అధ్యక్షునిగా కొనసాగిస్తున్న తోటి జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు సమస్యల కోసం, సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శి పటేరి రాము మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టు సమస్యలపై పోరాడుతున్న సంఘం టీయూడబ్ల్యూజే సంఘం మాత్రమేనని అన్నారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




## ఫైరింగ్ అరేంజ్ను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు...

**నార్సింగి అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి)** నార్సింగి గ్రామ శివారులో ఉన్న ఫైరింగ్ రేంజ్ను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు ఫైరింగ్ రేంజ్ లో ఉన్న సదుపాయాలు భద్రత ఏర్పాట్లు ఫైరింగ్ రేంజ్ స్థితి గురించి వివరంగా తెలుసుకున్నారు, సిబ్బంది శిక్షణ ప్రమాణాలను సమీక్షించారు అవసరమైన అప్ గ్రేడేషన్ భద్రతా ప్రమాణాల మెరుగుదల మరియు శిక్షణకు కావలసిన సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, నార్సింగి ఎస్ఐ సృజన, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి ల తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



## 'కొనుగోలు కేంద్రాలకై రైతన్న ఎదురుచూపు'



**మల్యాల, అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలంలో వరికోతలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన తన పంటను కల్లాలకు తరలిస్తున్నారు. కాగా, వరి ధాన్యం కల్లాలకు వస్తున్న క్రమంలో సొసైటీ, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

## మధిర పట్టణంలో ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేయండి

**–రోడ్ల మరమ్మతులకై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకోవాలి...**

**–బిజెపి జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు...**

**మధిర,అక్టోబర్ 16(మన వార్త):**తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై సంవత్సరాలు గడుస్తున్నా రోడ్ల దుస్థితి ఏ మాత్రం మారడం లేదన్నారు బిజెపి జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు.గురువారం మధిర పట్టణంలో బిజెపి శ్రేణులు ధ్వంసమైన రోడ్లను మరమతులు చేయాలని నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రామిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ,మధిర పట్టణంలో రోడ్లు గుంతల పడి అధ్వానంగా ఉన్నాయి అని వాహనదారులు,ఇబ్బందులు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్ అండ్ బి అధికారులు గుంతల పడిన రోడ్లను కనీస మరమతులు చేపట్టాలని లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర పట్టణంలో రోడ్లను ప్రత్యేక చొరవతో మరమ్మతులు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు, బిజెపి జిల్లా నాయకులు చిరివేరు సాంబశివరావు,బిజెపి పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పాపట్ల రమేష్,చిట్యాల శేషు కుమార్,పగడాల నాగేంద్రబాబు,బియ్యవరపు రామకృష్ణ,మదిరాజు సాయిరాం,ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసిన డాక్టర్ సుధాకర్ దేశ ముఖ్

**నార్సింగి అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి)** జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల పశువైద్య అధికారి డాక్టర్ సుధాకర్ దేశముఖ్ తెలిపారు. రాష్ట్ర పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆదేశానుసారం మండలం లోని గ్రామాలలో ఆయా తేదీలలో పశువులకు ఉచితంగా టీకాలు వేస్తామని తెలిపారు. గాలి కుంటు వ్యాధి సోకిన పశువుల లక్షణాల గురించి తెలుపుతూ వ్యాధి సోకిన జీవాలు కాళ్లలో పుండ్లు ఏర్పడి నడవలేక పోవడం, నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయలేదని అన్నారు. ఈ వ్యాధి వలన పశువులలో తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం, పని సామర్థ్యం తగ్గడం తో రైతుకు తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. రైతులకు నష్టాల నుంచి కాపాడడానికి తెలంగాణ ప్రభుత్వ పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ తరపున మండలంలో గ్రామాల వారిగా ఈ నెల 16 నుంచి నవంబర్ 8 వరకు ప్రత్యేక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 16 న సిక్కు తాండా, 16 నుంచి 18 వరకు శంఖాపూర్ లో, 19 – 22 వరకు జప్తి శివునూరు, 23 కాసుల పూర్, 24 వల్లూరు, భీం రావు పల్లి 25, 26 నుంచి 30 నర్సంపల్లీ, 31 – 2 నవంబర్ వల్లభాపూర్, శేరిపల్లి లో 3, 4 న, నార్సింగి లో 5 నుంచి 8 వరకు టీకా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 3 నెలలు పై బడిన అన్ని గో జాతి, గేదె జాతి పశువులకు ఈ టీకాలు వేయించాలని, చూడి పశువులకు సైతం ఈ టీకాలు సురక్షితమని అన్నారు. టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు గా చెవి పోగు వేసి, వాటి వివరాలు, పశు పోషకుల వివరాలను భారత్ పశుధన్ అప్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. గాలి కుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రైతులు సహకరించాలని డాక్టర్ సుధాకర్ దేశముఖ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ స్వామి, గోపాల మిత్ర ఎండి ఫజల్, నరహరి పాల్గొన్నారు.



## జర్నలిస్టుల హెల్త్ కార్డుల కోసం కృషి చేస్తాం...

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి...**

**- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో మెగా హెల్త్ క్యాంప్...**

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ ...**

**రామాయంపేట ,అక్టోబర్ 16 ( మన వార్త ప్రతినిధి )**జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందించే విధంగా టీయూడబ్ల్యూజే తరపున కృషి చేస్తున్నామని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి అన్నారు. గురువారం స్థానిక ప్రగతి రిసార్ట్ లో రామాయంపేట ప్రెస్ క్లబ్ ఎన్నికల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే, జర్నలిస్టులకు కూడా ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆయన అన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందించేందుకు రాష్ట్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన టియుడబ్ల్యూజే అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి. శ్రీనివాస శర్మ మాట్లాడుతూ టియుడబ్ల్యూజే సంఘం రామయంపేట ప్రెస్ క్లబ్ తరపున మండల పరిధిలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడానికి సన్నాహకాలు చేస్తున్నామన్నారు. రామయంపేట జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చిన తాను అందుబాటులో ఉంటానని జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంది శ్రీనివాసరెడ్డి తెలిపారు. అందరం కలిసి ఒక్కటిగా ముందుకు వెళితే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని జిల్లా కోశాధికారి వూడెం దేవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి పటేరి రాము, ఉపాధ్యక్షులు బొంతల సత్యనారాయణ, బల్ల యాదగిరి, కోశాధికారి తుజాల శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి కర్రే నరేందర్, కార్యవర్గ సభ్యులు తుడుం పెంటయ్య, సార్గు నర్సింలు, రామచంద్ర రెడ్డి, సర్దార్ లు పాల్గొన్నారు.




## బిగ్ బాస్ షో నిషేధించాలి బిజెపి నేత కమ్మరి శ్రీను




**–బుల్లితెరలో బిగ్ బాస్ షో నిలిపివేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు...**

**గజ్వేల్ అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి** బుల్లితెర లో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ షో నిలిపివేయాలని గజ్వేల్ నియోజకవర్గం బీజేపీ నేత కమ్మరి శ్రీను అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీవీలో ప్రసారం అవుతున్న బిగ్ బాస్ షో వెంటనే నిలిపి వేయాలని కోరుతూ హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, బిగ్ బాస్ షో ద్వారా సమాజం పెడదారి పడుతుందని, ముఖ్యంగా యువత బిగ్ బాస్ షోకు ఆకర్షితులై చదువుపై శ్రద్ధ లేకుండా వారి ఉజ్వల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా పాల్పడుతున్నారని, సమాజం తలవంచుకునే రీతిలో బిగ్ బాస్ షో నిర్వహించడం బాధాకరమని, కర్ణాటకలో బిగ్ బాస్ షో ఎలా అయితే బ్యాన్ చేశారు ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే బిగ్ బాస్ షోను నిషేధించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, లేనియెడల బిగ్ బాస్ హౌస్ ముట్టడిస్తామని హెచ్చరించారు

## మాదక ద్రవ్యాలకు నో చెప్పండి జీవితానికి అవును చెప్పండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి )**

అశ్వారావుపేట మండలాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు ఆదేశాల మేరకు అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట మండలం వ్యాప్తంగా గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఈ రోజు అశ్వారావుపేట రింగ్ సెంటర్ వద్ద మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాధ్యతగా సహకారం అందించాలని ఆయన కోరారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట పట్టణంలోని గంజాయి హాట్స్పాట్లలో నిత్యం తనిఖీలు చేపట్టడం, ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు చేయడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఎవరైనా నిషేధిత గంజాయి రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.చైతన్యం ు మాదక ద్రవ్యాలకు నో, జీవితానికి అవును కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు, ఎస్సైలు రామ్మూర్తి, అఖిలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## చట్ట పరంగా కొన్న ప్లాట్ల కు రక్షణ కల్పించండని వినతి



**జహీరాబాద్, అక్టోబర్ 16 (మన వార్త):** చట్ట పరంగా కొన్న తమ ప్లాట్లలో కట్టుకున్న తమ ఇండ్ల కు రక్షణ కలించాలని ప్లాట్ల లబ్ధిదారులు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ కు మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ప్రభుత్వ పరంగా స్థానిక పురపాలక సంఘం అధికారులు నిర్మించిన ఐడిఎస్ఎంటి కాలనీ 158 సర్వే నంబర్ లో గత 25 సంవత్సరాల క్రితం తాము ప్లాట్లు కొన్నామని ఎస్ఐ కి వివరించారు. అట్టి ప్లాట్ల లో మేము కట్టుకున్న ఇండ్లను గుర్తు తెలియని కొంత మంది వ్యక్తులు భారీ కూల్చివేత వాహనాలతో, బుల్డోజర్ లతో వారం రోజులుగా కూల్చి వేస్తున్నారని మొర పెట్టుకున్నారు. నానా కష్టాలు పడి కొన్న ప్లాట్లను, కట్టిన ఇండ్లను ధ్వంసం చేయకుండా అడ్డుకుని ఆదుకోవాలని ఎస్ఐ ని కోరారు.

## గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి)** జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. గురువారం పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల బాలురను సందర్శించిన ఆయన, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్కుమార్ నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు మరియు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ తోట ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ తోట ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని తెలిపారు.పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా గోడ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని, విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన సందర్భంగా జిల్లా క్రీడా సంస్థ తరపున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ పట్టిక, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన వంటి అంశాల్లో కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం భద్రాద్రి ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణ కుమారి, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో ఓణీల అలంకరణ, పంచకట్టు వేడుకల్లో పాల్గొన్న

# కొత్తగూడెంసొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి )**సుజాతనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామ వాస్తవ్యులు వీర్ల మహేష్, అనిత దంపతుల కుమార్తె కావ్యశ్రీకి ఓణీల అలంకరణ మహోత్సవం, కుమారుడు అక్షయ్ కుమార్‌కు పంచకట్టు వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, కోమారి రవీందర్, గుగులోత్ కోటేష్, తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆనందోత్సాహాలతో వేడుకలు జరగగా, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# 18 న బీసీ బంద్‌ను జయప్రదం చేయండి

**-42 శాతం రిజర్వేషన్ అమలయ్యేదాకా పోరాటం ఆపేది లేదు**

**-రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ కుట్ర వల్లే రాజ్యాధికారానికి దూరంగా బీసి లు భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ నాయకులు**


**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి )**తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా సెక్రటరీ కూడిక్యల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ (బీసీ జాక్) కన్వీనర్ గా కొదుమూరి సత్యనారాయణ, కో-కన్వీనర్ గా కవుడాగాని శ్రీనివాస్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులుగా అంకినీడు ప్రసాద్, కూడిక్యల సమ్మయ్య, గుమలాపురం సత్యనారాయణ, కురిమెళ్ళ శంకర్, బండి రాజు గౌడ్, కుదురుపాక మీనాక్షి, భూపతి శ్రీనివాస్, తూముల శ్రీనివాస్, మహంకాళి బిక్షపతి, మాదా శ్రీరాములు కొప్పెల్లి మునిల, తాండ్ర వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతు 42శాతం వాటా దక్కేవరకు తాము పోరాడతామని, రేపటి బంద్ కు అన్నీ రాజకీయ పార్టీలతో పాటుగా, విద్యా, యువజన, వర్తక సంఘాల నుండి మద్దతు తెలిపి ఉదయం 10 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల బీసిలు నష్టపోతున్నారని, గవర్నర్ దగ్గర బిల్లు ఆగిపోవడం వల్లే నేడు ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి కేంద్రానికి పంపించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అమలయ్యేలా చూడాలన్నారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి...

**-దివ్యాంగుడు రవికి బాటరీ ట్రై బండి ఇస్తానని కలెక్టర్ హామీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు యాదగిరిగిట్ట మండలం రామాజీపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు. ఇప్పటి వరకు రెండు బిల్లులు మీ అకౌంట్ లలో పడ్డాయా అని అడిగారు. స్లాబ్ వేసిన తరవాత ఫోటో తీసారా అని అడిగారు. మిగిలిన బిల్లులు కూడా వెంటనే వస్తాయని , మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో గృహప్రవేశం చేసుకోవాలని సూచించారు. తదనంతరం యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. గ్రామంలో మొత్తం ఎన్ని నిర్మాణంలో ఉన్నాయని. నిర్మాణంలో ఉన్న అన్ని ఇండ్లకు ఇప్పటి వరకు పనులు అయినంత వరకు బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న కొమ్మగాని లక్ష్మీ ఇంటిని పరిశీలించారు. లక్ష్మి ని ఇప్పటివరకు అన్ని బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసు కున్నారు. మేస్త్రీ కి ఎంత డబ్బులు ఇచ్చారని ఆరా తీశారు. ఇటుక ఎక్కడ నుండి కొనుగోలు చేశారని , ఎంత రేటు కి కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. లక్ష్మి కుమారుడు రవి పుట్టుక తో దివ్యాంగుడు ఇంట్లో ఇద్దరమే ఉంటాం రోజు గడవటం కష్టంగా ఉందని చిన్న డబ్బా కొట్టు ఉందని చెప్పడంతో వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులుతో మాట్లాడి వారికీ కిరాణా కొట్టు పెట్టు కోవడానికి లోన్ ఇప్పించమని ఆదేశించారు. అలాగే రవికి కూడా బాటరీ ట్రై బండి ఇప్పిస్తా అని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## యాదాద్రి జిల్లాలో నిబంధనలు పాటించని మార్వాడీ రాజస్థానీయులు...

**-అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి...**

**-మార్వాడి వద్ద కొన్న వస్తువులకు బిల్లులు ఇవ్వరు...**

**-నాణ్యతగల వస్తువులతో వ్యాపారం చేస్తున్న మేము అన్యాయమై పోతున్నాము...**

**-ఆందోళనలో కొందరు స్థానిక వ్యాపారులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంకు కూత వేటు దూరంలో ఉన్న భువనగిరిలో కుటుంబ జీవనం కోసం ఇక్కడి స్థానికులు చిన్న చిన్న వ్యాపారాలని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు..?అంతా బాగుంది. , కానీ మారినా పరిస్థితులు వల్ల ఇక్కడి వర్తకులకు అన్యాయం చేస్తున్నారని స్థానిక వర్తకులను కొందరు మార్వాడీలు అలాగే రాజస్థానీలు ఇప్పుడు భువనగిరి మార్కెట్ ని శాసిస్తున్నారనీ ఇక్కడ జోరుగా చర్చ జరుగుతుంది. నిజాయితీగా ఉన్న భువనగిరి పట్టణంలోకి కొన్ని కల్తీ సరుకులు , అలాగే రెండు మూడు రోజులకే పాడైపోయే విద్యుత్ పరికరాల అమ్మకాల్లో మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా మోసాలు జరుగు తున్నాయని స్థానిక వినియో గదారులు వాపోతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఆడవారి గాజుల అమ్మకాల్లో మోసాలు కొనుగోలు చేసేటప్పుడు బాగుంటాయని , గ్యారెంటీగా ఉంటాయని నమ్మబలుకుతూ విగ్రహాలు చేస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టి కొనుక్కుంటే అవి నాలుగైదు రోజులకు పగిలి పోవడం , కలర్ పోవడం వల్ల వాటిని అమ్మలేక ఉంచుకోలేక నష్టపోతున్నామని , స్థానిక వినియోగదారులు లబోదిబో మంటున్నారు.. ఇక్కడి మార్వాడీలు.. రాజస్థానీ వాసుల పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ కొన్న సరుకులకు వస్తువులకు ఒరిజినల్ బిల్లులు ఇవ్వరు.. వారు తెచ్చిన సరుకుల వస్తువుల బిల్లులు చూపించరని పలువురు పేర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నకిలీ వస్తువులు దిగుమతి జరుగుతుంది..భువనగిరి పట్టణానికి అక్రమ ప్లాస్టిక్ దిగుమతి చేసేది కొందరు మార్వాడిలు.. రాజస్థానీలే అందులో ఎలాంటి సందేహం లేదు..? ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ ను తెలంగాణకు పెద్ద ఎత్తున దిగుమతి చేస్తుంది మార్వాడి వ్యాపారులే..? ననీ పలువురు ఆరోపణలు చేస్తున్నారు..భువనగిరి పట్టణం మార్వాడి..రాజస్థానీల బిజినెస్ ఆక్రమణలోకి వెళ్ళింది..ఒక్క బంగారం వ్యాపారమే అంటూ వచ్చి నేడు భువనగిరిలో హొటల్స్ , ఎలక్ట్రానిక్ షాపులు , మొబైల్ షాపులు , పండ్ల షాపులు , చెప్పుల షాపులు , స్వీట్ షాపులు ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ రాష్ట్రం మొత్తం మార్వాడీ రాజస్టీనీయుల హస్తగతం అవుతుందని భువనగిరి పట్టణ ప్రజలలో చర్చ జరుగుతుంది. తాతల తండ్రుల నాటినుండి తర తరాలుగా జీవనం సాగిస్తున్న తమకు అన్యాయం జరగకుండా చూడాలని.. మార్వాడి రాజస్థానీయుల వ్యాపారాలను కంట్రోల్ చేస్తూ తమకు న్యాయం చేయాలని భువనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధికారులను , ఎమ్మెల్యేలను , ఎంపీలను మంత్రులను కోరుతున్నారు.



# పల్లె దవాఖానని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**-ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి...**

**-వైద్యులకు సిబ్బందికి సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి** వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ఆసుపత్రి కి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు గురువారం రోజు యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలో పల్లె దవాఖాన ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ప్రతి రోజు ఆసుపత్రికి ఓ.పిలో ఎంత మంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు ఏ రోగాలతో వస్తున్నారని , అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలుసుకున్నారు. సిబ్బంది అందరూ రోజు విధులకు హాజరవుతున్నారా..అని అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించారు. గత నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని , ఎక్కడ అయ్యాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని ఈ డి డి లు ఉన్నాయని , పసి పిల్లలకు వ్యాక్సినేషన్ వేస్తున్నారా అని , ప్రతి నెల ఆ డేట్ ప్రకారం చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ వేయాలన్నారు. ఈ ఆసుపత్రిలో గత నెలలో రెండు డెలివరీ ఉంటే అవి ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగాయని సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ నెల లో ఒక్క డెలివరీ డేట్ ఉందని వాళ్ళు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించు కుంటారా అని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం యాదగిరి గుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , అవి ఎంత మేరకు నిర్మాణ పనులు పూర్తి అయ్యాని , అయినంత వరకు బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయిన ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు 3 దశలలో బిల్లులు వచ్చాయా అని కలెక్టర్ కు తెలిపారు. మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేసుకోని కొత్త ఇంటికి వెళ్ళాల అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు




# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**-సమయపాలన పాటించని పలువురు రెవెన్యూ అధికారులు సస్పెండ్...**


**-ఉద్యోగులు విధుల్లో నిబద్ధతతో పనిచేయాలి...**

**-ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు...**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్...**

**మునగాల అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)**విధులకు గైర్హాజరయ్యే, సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. గురువారం కలెక్టర్ సూర్యాపేట జిల్లా,మునగాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ డి. సత్యనారాయణ,ఎంపీఎస్ ఓ సంపత్,జూనియర్ అసిస్టెంట్ సునీల్ గవాస్కర్,రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ లు విధులకు రిపోర్ట్ చేయలేదు. కార్యాలయ సమయం ఉదయం 10.30 దాటినప్పటికీ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గైర్హాజరైన వారందరినీ విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.అంతే కాక ఈ అంశం పై తహసీల్దార్ సరితను వివరణ కోరారు.జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించగా, మొత్తం కార్యాలయంలో 18 మంది ఉద్యోగులకు గాను నలుగురు ఉపనియామకంపై ఇతర కార్యాలయాలలో పని చేస్తుండగా,ఇద్దరు ఆకస్మిక సెలవుల పై ఉన్నారు.మరొక ఉద్యోగి సర్వే విధులకు వెళ్లారు.డిప్యూటీ తహసిల్దార్, ఎంపీ ఎస్ఓఎస్,రికార్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కాలేదు.తక్కినవారు హాజరయ్యారు.సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరుకావాలని, ఒకవేళ విధులకు గైర్హాజరైనా ,ఆలస్యంగా వచ్చిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.





## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించాలి...

**–వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి** నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం రోజు హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య




ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు , కలెక్టర్లు , సహాయ ఎన్నికల అధికారులు , తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని , ఫారం 6 , 7 , 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , ఎలక్షన్స్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించే వరకు కృషి చేయాలి

**కోదాడ అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)** జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని,సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ విద్యార్థులకు



పిలుపునిచ్చినారు. గురువారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ చేశారు. విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల పరిసరాలను పరిశీలించారు.

## సరైన పోషకాహారంతో ఆరోగ్యకరమైన జీవితం...

**–ప్రతి గర్భిణీ స్త్రీలకు శ్రీ మంతం.. సంప్రదాయ పద్ధతిలో చీర గాజులు పూలు పండ్లు అందజేత...**

**–నూతనంగా జన్మించిన చిన్న పిల్లలకు అన్న ప్రసాదం...**

**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య.**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు ఈ పోషణ మహోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ బడుతున్నాయి. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం రోజు పోషక మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించి సంప్రదాయ పద్ధతిలో చీరను గాజులను పూలను పండ్లను అందజేశారు. ఆ తర్వాత నూతనంగా జన్మించిన పిల్లలకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ పిల్లలు , గర్భిణులు , బాలింతలు , కిశోర బాలికల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం , ఆరోగ్య అవగాహన పెంపొందించడం చాలా అవసరమని అన్నారు. అంగన్వాడీ లో మహిళలు , పిల్లలకు రాగి లడ్డూలు , మిల్లెట్స్ చిరుధాన్యాలు , పండ్లు , ఆకుకూరలు వంటివి అందించి పోషకాహారం పై వారికి అవగాహన కల్పించడంలో అంగన్వాడీ టీచర్లు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది , ఆశా వర్కర్లు తల్లి దండ్రులు , యువత , విద్యార్థులకు పోషకాహారం అందజేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ నగేష్...

**–గ్రామ పాలన అధికారులు సాదా బైనామా ఎంక్వయిరీ పటిష్టంగా అమలు చేయాలి...**

**చేగుంట అక్టోబర్ 16 ( మన వార్త ప్రతినిధి)**పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా పనిచేయాలని గ్రామ పాలన అధికారులు సాదా బైనామా విచారణ పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ తెలిపారు, చేగుంట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం మెదక్ జిల్లా ఆదనపల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఆయన



సమావేశాన్ని నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాల చర్యలు తీసుకోవాలని ఆయన రెవెన్యూ అధికారులు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పాలన అధికారుల పనితీరు బాగుండాలని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో భూ సమస్యల పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు మోడ్యుల్లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్లో లేకుండా పరిష్కరించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివప్రసాద్, ఆర్ ఐ సంతోష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18 న బీసీ బంద్‌ను జయప్రదం చేయండి 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేదాకా పోరాటం ఆపేది లేదు భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16 (మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా సెక్రటరీ కూడిక్యల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ (బీసీ జాక్) కన్వీనర్ గా కొదుమూరి సత్యనారాయణ, కో-కన్వీనర్ గా కవుడాగాని శ్రీనివాస్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులుగా అంకినీడు ప్రసాద్, కూడిక్యల




సమ్మయ్య, గుమలాపురం సత్యనారాయణ, కురిమెళ్ళ శంకర్, బండి రాజు గౌడ్, కుదురుపాక మీనాక్షి, భూపతి శ్రీనివాస్, తూముల శ్రీనివాస్, మహంకాళి బిక్షపతి, మాదా శ్రీరాములు కొప్పెల్లి మునిల, తాండ్ర వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 42శాతం వాటా దక్కేవరకు తాము పోరాడతామని, రేపటి బంద్ కు అన్నీ రాజకీయ పార్టీలతో పాటుగా, విద్యా, యువజన, వర్తక సంఘాల నుండి మద్దతు తెలిపి ఉదయం 10 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల బీసిలు నష్టపోతున్నారని, గవర్నర్ దగ్గర బిల్లు ఆగిపోవడం వల్లే నేడు ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి కేంద్రానికి పంపించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అమలయ్యేలా చూడాలన్నారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సెల్లార్ ను కేవలం పార్కింగ్ కే వాడుకోవాలి...

**–లేనియెడల అట్టి భవనాలను సీజ్ చేయబడతాయి...**

**–హెచ్చరికలు జారీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్..మున్సిపల్ కమిషనర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి** భువనగిరి పురపాలక సంఘం యందు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , పురపాలక సంఘ ప్రత్యేక అధికారి ఏ భాస్కర రావు అధ్యక్షతన కౌన్సిల్ హాల్ యందు పట్టణంలోని సెల్లార్ కలిగి ఉ




న్నటువంటి భవన యజ మానులు , జన్మభూమి షాపుల లీజుదారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని సెల్లార్ భవనాలు కలిగి యున్న వారందరూ తమ సెల్లార్ను కేవలం పార్కింగ్ కొరకే వినియోగించాలని , ఇతర ఏ అవసరాలకు వినియోగించ కూడదని తెలియజేయడమైనది. ఒకవేళ సదరు సెల్లార్ను ఇతర వినియోగం కొరకు వినియోగించి నచో అట్టి భవనాలను సీజ్ చేయబడతాయని హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండా స్థానిక జగదేకపూర్ చౌరస్తా వద్ద గల జన్మభూమి మడుగులను ఎవరికైతే లీజ్ నిమిత్తం కేటాయించబడినదో, అట్టి లీజు దారుడు మాత్రమే వినియోగించుకోవాలని , ఆ విధంగా కాకుండా సదరు షాపును సబ్ లీజ్ నిమిత్తం వేరే వారికి ఇచ్చిన ఎడల , సదరు లీజ్ ను రద్దు గావించి ఇతరులకు కేటాయించబడునని తెలియజేశారు. ప్రస్తుతం సదరు షాపులలో లీజుంటున్న వారందరూ వారి వారి యొక్క షాపు పనులను సకాలంలో చెల్లించగలరని , ఎక్కువ మొత్తంలో బకాయి ఉన్నవారు రెండు లేదా మూడు దఫాలుగా చెల్లించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రామలింగం , మున్సిపల్ అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియన్ –పోషణ మాసం..సరైన పోషణ– ఆరోగ్య తెలంగాణ

**–పోషణ లోపం ఏ ఊర్లో కనిపించకూడదు.భద్రాద్రికొత్తగూడెంసిడిపిఓ పద్మశ్రీ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం అర్బన్,,రామవరం అంగన్వాడి సెక్టార్, ఆధ్వరంలో ,పోషణ



మాషోత్సవాలు ప్రోగ్రాం లో సి డి పి ఓ పద్మశ్రీ . ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .పోషణ మాసంలో భాగంగా తల్లి బిడ్డ ఆరోగ్యం తక్కువ ఖర్చుతో దొరికే మొలకెత్తిన గింజలు చిరుధాన్యాలు గర్భిణీ స్త్రీలకు ముఖ్యంగా తీసుకోవాలని అన్నారు. పోషణ లోపంతో ఏ ఊరు కనిపించకూడదని తల్లి బిడ్డల ఆరోగ్యమే రక్షణ కవచంగా మన అంగన్వాడి టీచర్లు ఉండాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం జరిపించారు. గర్భిణీ లూ, బాలింతల కు తక్కువ ఖర్చుతో దొరికే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినాలి. ఆరోగ్యం న్ని ఎప్పటికప్పుడు కాపాడుకోవాలి. బ్లడ్ పర్సంటేజ్ 11 12 ఎరిగేలా చూసుకోగలరు . పప్పు దినుసులు కూడా తినాలి. ప్రతి నెల బరువు పెరిగేలాగా చూసుకోవాలి. మన అంగన్వాడి కేంద్రంలో ఒక్క పూట భోజనం, పాలు గుడ్డు,ఆహారం సెంటర్లోనే తినాలి, కిశోర బాలికలు పల్లి చిక్కీలు రోజుకు ఒకటి మాత్రమే తినాలి ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలి. బరువు కూడా పెరిగేలా చూసుకోవాలి. ఈ పల్లి చిక్కిల వల్ల మీకు ఎంత బ్లడ్ పర్సంటేజ్ పెరిగింది అనేది కూడా మాకు సమాచారం అందించాలి. బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలి. 6 నుండి 3 సంవత్సరాలు బాలామృతం పిల్లలు హెూల్డింగ్ తగ్గ బరువు ఉండేలా చూసుకోగలరు. ప్రతి నెల ఒకటో తారీకు నుంచి ఐదో తారీకు వరకు బరువులు కంప్లీట్ చేసుకోవాలి. తల్లుల తోటే ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు రామవరం అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి రామవరం అంగన్వాడి టీచర్లు మరియు తల్లులు పిల్లలు గర్భిణులు తదితరులు పాల్గొన్నారు

## రేపాకలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం...

**–130 మందికి కంటి పరీక్షలు 30 మందికి ఆపరేషన్ ఎంపిక...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.రేపాకతో




పాటు సోమారం పేట,కిష్టాపూర్,ఆరెపల్లె,గుండారం,తాళ్లల్లపల్లె,కల్లెపెల్లి గ్రామాలకు చెందిన 130 మంది గ్రామస్తులకు నేత్ర వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు.అందులో 30 మందిని కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా,వారిలో 14 మందిని అదే రోజు ఉచిత వాహనంలో రేకుర్తి నేత్ర వైద్యశాలకు తరలించారు.ఈ సందర్భంగా "లయన్స్ క్లబ్ సభ్యులు" మాట్లాడుతూ సమాజ సేవే తమ ప్రధాన లక్ష్యమని,ప్రతి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం,పేదలకు ఆహారం,బట్టలు అందించడం,వృద్ధులకు చేతికర్రలు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.కంటి చూపు కోల్పోయిన వారికి చూపు తిరిగి తెప్పించాలనే ఉద్దేశంతో ఈ నేత్ర వైద్య శిబిరం నిర్వహించామని,గ్రామస్థుల స్పందన చాలా ఉత్సాహంగా ఉందని వారు పేర్కొన్నారు."మానవ సేవే మాధవ సేవ"అనే ధ్యేయంతో సేవా కార్యక్రమాలను పారదర్శకంగా కొనసాగిస్తున్నామని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఎఫ్.డబ్ల్యూ.సి.బి.సరళ,ఆర్.సి.సంపత్ కుమారి,అధ్యక్షులు పాత కిరణ్ కుమార్ రెడ్డి,ఉపాధ్యక్షులు మారం ప్రశాంత్,కార్యదర్శి రౌండ్ల ప్రభాకర్ రెడ్డి,కోశాధికారి టి.నాగశేషు,సభ్యులు మంద విష్ణు వర్ధన్ రెడ్డి,ఒంటెల సత్యలక్ష్మి, ఒంటెల రాఘవేందర్ రెడ్డి,కామిరెడ్డి సదాశివ రెడ్డి,గన్ను రాజిరెడ్డి,ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి,రేకుర్తి నేత్ర వైద్యశాల వైద్య నిపుణులు డా.చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తన తల్లి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణం- మృతురాలి కుమారుడు



**మల్యాల, అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలం కొండగట్టు ఆలయ పరిసరాల్లో గురువారం విద్యుత్ షాక్ తో వృద్ధురాలు వెనగంటి రాజేశ్వరి(84) మృతి చెందింది. కాలకృత్యాలు తీర్చుకునే క్రమంలో కోనేరు పక్కనే ఉన్న టాయిలెట్స్ దగ్గరికి వెళ్లి, టాయిలెట్స్ గోడకి ఆనుకొని ఉన్న ఇనప జాలిని ముట్టుకోగా విద్యుత్ షాక్ తో అక్కడే కుప్పకూలి మృతి చెందింది. దీంతో వృద్ధురాలిని రక్షించే క్రమంలో ఆమె కోడలు సరితకు కూడా విద్యుత్ షాక్ తగిలి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కాగా, తన తల్లి కరెంట్ షాక్ తగిలి మరణించడానికి ప్రధాన కారణం కొండగట్టు ఆలయ ఈవో, సంబంధిత అధికారుల నిర్లక్ష్యమేనని మృతురాలి కుమారుడు సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## స్వర్ణగిరి శ్రీనివాసుడికి తిరుప్పావడ సేవ...

**-అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి** కలియుగ ప్రత్యక్ష దైవమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ



సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని , లడ్డు , వడ, తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం మాడవీధులలో స్వామి వారిని ఊరేగిస్తూ తిరివీధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం దీప కాంతుల నడుమ ఉయ్యాలపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీనివాసుడు. చూసి తరించిన భక్తజనం. ఈరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రాన్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి...**

**-గజ్వేల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్ ,మురళి...**

**గజ్వేల్ అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి** గీతాంజలి జూనియర్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులకు



మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ తదితర అంశాల గురించి మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, గజ్వేల్ షీటీమ్ బృందం ఈ సందర్భంగా ఇరువురు ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా గురువారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు.ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి,అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## నా ఆలోచనలు పుస్తకాన్ని ఆవిష్కరించిన కె టి ఆర్

**హనుమకొండ అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి):**గొప్ప సామాజిక స్పృహతో తెలంగాణ మీద



మమకారంతో పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంపై నమ్మకంతో కాకతీయ యూనివర్సిటీ బిఆర్ఎస్వి నాయకులు పిన్నింటి విజయ్ కుమార్ రాసిన అనేక వ్యాసాలను నా ఆలోచనలు అనే శీర్షికతో ఒక మంచి పుస్తకం రాయడం గొప్ప పరిణామమని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రచయితను అభినందించారు.తెలంగాణ భవన్ వేదికగా పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం గురించి, ప్రాంతీయ,జాతీయ పరిస్థితులపై చాలా మంచి అవగాహనతో ఎన్నో వ్యాసాలను గతంలో రాశారు. ఇప్పుడు కొత్తగా ఆ వ్యాసాలన్నింటిని ఒక నా ఆలోచనలు అనే పుస్తకం ద్వారా మీ ముందుకు తీసుకువస్తున్నారు. నా చేతుల మీదుగా ఆవిష్కరింపబడడం ఆనందంగా వుందని కేటీఆర్ అన్నారు.పుస్తక పఠనం తగ్గిపోయిన ఈ రోజుల్లో ఇట్లాంటి యువ రచయితలు ముందుకు వచ్చి పుస్తకాలు రాస్తున్న విజయ్ లాంటి వారిని తప్పకుండా ప్రోత్సహించాలని కేటిఆర్ కోరారు.అనంతరం రచయిత,విద్యార్థి నాయకుడు విజయ్ ని అభినందించారు.ఈ సందర్భంగా జనగామ శాసన సభ్యులు డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు ప్రత్యేకంగా పుస్తక ఆవిష్కరణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి డా.రాజయ్య,మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్,శేరి సుభాష్ రెడ్డి,విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, కాకతీయ యూనివర్సిటీ బిఆర్ఎస్వి ఇంచార్జి జెట్టి రాజేందర్,రాజేష్ నాయక్, ప్రశాంత్,అభిషేక్, నితిన్,రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొని విజయ్ కి అభినందనలు తెలిపారు..

# బీసీ బంద్ పోస్టర్ ఆవిష్కరణ...

**-బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమిస్తాం...**

**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్...**

**హనుమకొండ అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ నక్కలగుట్ట కాకతీయ హరిత హోటల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ నేల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బీసీ బంద్ విజయవంతం చెయ్యాలని బంద్ పోస్టర్ ను బీసీ జేఏసీ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ, ఈ రాష్ట్రములో విద్య,కార్పొరేట్ రంగాలు అన్ని అగ్రవర్ణాల గుప్పిట్లో ఉన్నాయిని,ఈ బంద్ ను విఫలం చెయ్యాలని కుట్రలు చేస్తున్నారని, బంద్ కు సహకరించకపోతే ఖబర్దార్ అని అన్నారు.ఈ నేల 18 న జరుగుతున్న బంద్ కు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని విద్యాసంస్థలు,వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు,సినిమా హల్ లు, హోటల్,బస్సులు,ఆటోలు, షాపింగ్ మాల్ లు,ఇంకా మిగితా అన్ని సంస్థలు స్వచ్ఛందంగా



బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓబీసీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆర్డినెన్స్ తీసుకొచ్చిన ప్రభుత్వం దాన్ని కాపాడుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు.బీసీలకు రిజర్వేషన్లు కాపాడుకోలేని ప్రభుత్వం అసలు కులగణన ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో ఇలాంటి డిమాండ్ లేకున్నా చట్టం తక్షణమే రూపొందించారు.కాని బీసీ వర్గాల సమస్యలు దశాబ్దాలుగా ఉన్నప్పటికీ ప్రాధాన్యత ఇవ్వకపోవడం బీసీల పట్ల బిజెపి వైఖరి తెలియజేస్తుందన్నారు.రిటైర్డ్ ప్రొఫెసర్ కూర కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ రిజర్వేషన్ల కోసం చేసే పోరాటాలను,రాజ్యాధికార పోరాటాలు మిళితం చేసి సరికొత్త ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం బీసీ సమాజం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మరావు బీసీ జేఏసీ నాయకులు దొడ్డపల్లి రఘుపతి, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మేలా శోభరాణి, గడ్డం భాస్కర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. సంగాని మల్లేశ్వర్, కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెపు సమ్మయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు గిరిబోయిన రాజయ్య యాదవ్,నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సురేష్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సాంబరాజు అంకయ్య,గోపా జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డా. చిర్ర రాజు గౌడ్, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి సురేష్ గౌడ్, బీసీ బీసీ, యూత్ జేఏసీ నాయకులు ఏరుకొండ పవన్ గౌడ్, గొట్టే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా బీసీ జేఏసీ బందును విజయవంతం చేయండి

**-మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు పోవాలని వివాదం చేసారు...**

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాఅధ్యక్షులు మంచర్ల నాగేశ్వరావు....**

**ములుగు అక్టోబర్ 16 మనవార్త** ములుగు జిల్లా జేఏసీ అధ్యర్యంలో జరిగిన సమావేశం లో జేఏసీ అధ్యక్షులు ముంజలా బిక్షపతి గౌడ్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు కోసం ప్రియమైన ఎస్టి, ఎస్సి,మైనార్టీ అనుబంధ సంఘాలు మరో తెలంగాణ ఉద్యమం,తరహా ఉద్యమ కార్యచరణకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. కనీసం బీసీలకు జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్, ఎన్నికలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించరా అంటూ ప్రభుత్వాలను ప్రశ్నించారు.గత 30 ఏళ్ల నుండి బీసీల



జనాభా గణనీయంగా పెరిగిన తగిన రిజర్వేషన్ లేక అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని,కనీసం స్థానిక ఎన్నికలలోనైనా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేరా ఇదెక్కడి వ్యవస్థ అని అన్నారు.బీసీ ప్రజలు అందరు కలిసి ముక్తకంఠంతో పోరాటం చేయాలని అన్నారు. రాజకీయాలు ముఖ్యం కాదు, రాజ్యాధికారం బీసీలకు కావాలని,అగ్రకులాల అధిపత్యంలో బీసీలు నలిగిపోతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలందరూ రాజకీయాలకతీతంగా కుల సంఘాలు ప్రజా సంఘాలు ఐక్యతగా భావించి బందులో పాల్గొనాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ నిర్వహించే బందును విజయవంతం చేయడానికి ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరిగిన బీసీ జేఏసీ సమావేశానికి హాజరై 18 వ తారీకు న తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పోనుగోటి రవి,గోల్కొండ రాజు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్,వెంకటాపురం మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బట్ట నాగేందర్,మల్లంపల్లి మండల అధ్యక్షులు జింక వేణు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ బక్కి నవీన్,మహమ్మద్ బాబుల్, కుక్కల సంపత్,నారోజు అఖిల్, మహమ్మద్ ఖలీల్, భాస్కర్ గౌడ్,చింత నిప్పుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**కోదాడ అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.గురువారం కోదాడ మండలం బాలాజీ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో,పాటు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.

## హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ కమిషనర్




**హసన్ పర్తి అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ పరిధిలో లోని గ్రామాలు,ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు,రౌడీ షీటర్లు,అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సీపీ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, హన్మకొండ కరీంనగర్ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యలపై సీపీ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలు అభిమానాన్ని పొందాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## బొల్లిబొత్తుల దేవదాసు ప్యానెల్ ఇంటింటి ప్రచారం

**-పద్మశాలి లకు సేవ చేయడమే లక్ష్యం బొల్లిబత్తుల దేవదాసు...**

**గజ్వేల్ అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సహకార సంఘం ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బొల్లిబత్తుల దేవదాసు ప్యానల్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి కులస్తుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న బొల్లి బత్తుల దేవదాసు, పద్మశాలి సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు గాడిపల్లి అనూప్,సీనియర్ నాయకుడు తలకొక్కుల మధు సూధన్ మాట్లాడుతూ మార్పు కోసం,అనే ట్యాగ్ లైన్ తో పద్మశాలి సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా దేవదాసు, ఉపాధ్యక్షులుగా కోట కిషోర్, ప్రధాన కార్యదర్శిగా గాడిపల్లి ఎల్లంరాజు, కోశాధికారిగా హనుమాన్ దాస్, సహాయ కార్యదర్శిగా సబ్బని నరేష్ పోటీ చేస్తున్నారని కుర్చీ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పద్మశాలి సమాజానికి పిలుపునిచ్చారు, పద్మశాలి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ధ్యేయంతో పద్మశాలి యువత అంతా కలిసి దేవదాస్ ప్యానల్ కు సపోర్ట్ చేస్తూ ముందుకు వెళుతుందని పద్మశాలి సమాజంలో మంచి ఆదరణ ఉందని, భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, ఆదివారం జరగబోయే పద్మశాలి ఎన్నికల్లో అందరూ పాల్గొని కుర్చీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, పద్మశాలి ఫంక్షన్ హాల్ పూర్తి చేసి, నిరుపేద పద్మశాలి సమాజానికి అండగా ఉంటామని ఏ సమస్య వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చు అని, పద్మశాలి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ యూత్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,నాయకులు హనుమండ్ల నాగరాజు నేత, టి రాజేశం, కుడిక్యాల రమేష్,ఎడెల్లి విష్ణువర్ధన్, భాస్కర్, ప్రసాద్, సత్యం, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు



## టి సేఫ్ యాప్ పై అవగాహన సదస్సు

**కోదాడ అక్టోబర్ 16(మన వార్త ప్రతినిధి)**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో,కోదాడ షీ టీమ్ సిబ్బంది పట్టణంలో గల సుగుణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ షీ టీమ్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ.. షీ టీమ్స్, మహిళల భద్రత మరియు రక్షణ,సైబర్ నేరాలు మరియు టి సేఫ్ యాప్ ను ప్రయాణిస్తున్నప్పుడు ఉపయోగించుకోవాలని తెలిపినారు. ప్రతి మహిళ సెల్ లో టి సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు షీ టీమ్ మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.




## రంగనాథ స్వామిని దర్శించుకున్న పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి

**శ్రీరంగాపురం అక్టోబర్ 16 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో వెలసిన శ్రీరంగనాథ స్వామిని గురువారం ఉదయం పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి దర్శించుకోవడం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో నారాయణస్వామిని ఆలయంలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం నారాయణస్వామి మాట్లాడుతూ ఇంత ప్రఖ్యాతిగాంచిన రంగనాథ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తర్వాత వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ సీఎం నారాయణ స్వామికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వంటమనుషులు లేక విద్యార్థులే వంట మనుషులు లా కల్వకుర్తి గిరిజన ఆశ్రమ పాఠశాల




**కల్వకుర్తి. అక్టోబర్ 16 మనవార్త ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో దసరా నుండి వంట మనుషులు విధులలో రాకపోవడంతో విద్యార్థినీ విద్యార్థులు తిండి తిప్పలులేకనరకంఅనుభవిస్తున్నారుదసరా పండుగ తర్వాత విద్యార్థిని విద్యార్థులు అస్తవ్యస్తలు పడుతూ ఆకలికిఅలమటిస్తున్నారు. ప్రిన్సిపాల్ పట్టించుకోకపోవడంతో రెండు రోజులుగా విద్యార్థులు అందరూ కలిసి రోడ్డు మీదికి రావడం ధర్నా చేయడం జరిగింది,సంబంధిత ఈ విషయాలు అన్నీ తెలిసిన తమకు ఏది పట్టనట్టు ఏది తెలియనట్టువ్యవహరిస్తున్నారు. విద్యార్థుల ప్రాణాలు పోతే గాని చర్యలు తీసుకోము అనే విధంగా ఉన్నత అధికారుల తీరుంది. హాస్టల్లో తమ పిల్లలు ఆకలితో అలమటించడం చూడలేక విద్యార్థుల తల్లిదండ్రులు చేసేది ఏమీ లేక తమ ఇండ్లకు తీసుకెళ్తున్నారు, ఉన్నత అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు,ఈ ఆశ్రమ పాఠశాలలో భోజనం నాణ్యత లేకపోవడం ఆరోగ్య సమస్యలు వల్ల చాలా చోట్ల ఫుడ్ పాయిజన్ పురుగులు వచ్చిన అన్నం, వంట మనుషులు వాచ్ మెన్ బాత్రూం క్లీన్ చేసేవారు లేక పోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు నరకం చూడవలసివస్తుంది. అంతేకాకుండా వంట పనిలో గదులు శుభ్రం చేయకపోవడం. బాత్రూంలో దుర్వాసన రావడం ఇవేవీ హాస్టల్ వార్డెన్ గాని టీచర్స్ గాని పట్టించుకోకపోవడం తమ బాధ ఎవరికి చెప్పాలో తెలియక మీడియా మిత్రులకు తెలియజేయడం జరుగుతుందని తమకు న్యాయం చేయాలని దండాలు పెట్టి మరి కోరిన విద్యార్థులు. ముందు ఏ.ఎన్.ఎం.ను తొలగించాలని ఏ సమస్య పట్టించుకోదని విద్యార్థులు అనారోగ్య పాలైన టైం కు రాకపోవడం వల్ల చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు పెద్ద సమస్యలవుతున్నాయని బాలికల ఆరోగ్య సంబంధిత బాధలు పెరుగుతున్నాయని, చేసేది ఏమీ లేకనే ఈరోజు విద్యార్థినులు రోడ్ల పైన ధర్నాలకు దిగడం జరిగిందని ఇంత జరిగినా కూడా చూస్తూ కూర్చున్న అధికారులు,ఈ విషయంలో జిల్లా కలెక్టర్. స్థానిక ఎమ్మెల్యే స్పందించి విద్యార్థులకు కనీస అవసరాలు త్వరగా తీర్చాలని విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు మీడియా మిత్రులను కోరారు.



## గ్రీన్ బ్యాడ్జీలు ధరించి ధన్యవాదాలు తెలియజేసిన ఉపాధ్యాయులు...




**చిన్న శంకరంపేట అక్టోబర్ 16 ( మన వార్త ప్రతినిధి )**ప్రాథమిక పాఠశాల పర్యవేక్షణ బాధ్యతలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్జిటి ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించడం పై హర్షం వ్యక్తం చేశారు, చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రీన్ బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు, పి ఎస్ హెచ్ ఎం ఎ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నేడు పిఎస్ హెచ్ఎంలు, ఆకుపచ్చ బ్యాడ్జీలు ధరించి మద్దతు తెలపాలని పిలుపునివ్వడంతో క్లోజ్ అంతా కూడా ఆకుపచ్చ బ్యాడ్జీలు ధరించి మద్దతు తెలిపినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలయ్య, ఎస్ జి టి కవిత తదితరులు పాల్గొన్నారు

## గాడ్ త్రెసా మహిళా మండలి సభ్యుల మధ్య జరిగిన వివాదాన్ని పరిష్కరించే సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 16( మనవార్త ప్రతినిది** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమితి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి కార్యాలయంలో, గాడ్ త్రెసా మహిళా మండలి సభ్యుల మధ్య జరిగిన వివాదాన్ని పరిష్కరించే సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఎస్. జయలక్ష్మి పాల్గొని, సభ్యులు ఐక్యంగా ఉండి కృషి చేయాలని, అలాగే సమాజంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే దిశగా మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా డ్యాప్‌క్యూ బృంద సభ్యులు పాల్గొన్నారు. భద్రాచలం అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సైదులు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లా రెడ్డి హాజరయ్యారు



## విద్య బోధనను పర్యవేక్షించిన ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరరావు

**వాజేడు అక్టోబర్ 16 మనవార్త** వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ఎంపిపియస్ వాజేడు పాఠశాలకు ప్రార్థన సమయంలో హాజరయ్యారు. అనంతరం ఎంపీపీయస్ మురుమూరు కాలనీ,ఎంపీపీయస్ మురుమూరు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనను పర్యవేక్షించి ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు కూడా టిఎల్ఎంలు ఉపయోగించాలని విద్యార్థులు యొక్క అభ్యసన సామర్థ్యం పెంపొందించాలని ప్రతి ఉపాధ్యాయుడు కూడా వర్క్ పుస్తకాలను అనుసరించి పిల్లల్లో నైపుణ్యాలను పెంపొందించాలని చెప్పడం జరిగింది. ప్రతి ఉపాధ్యాయుడు కూడా టీచింగ్ డైరీ రాయాలని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంపీపీయస్ బిజినేపల్లి, ఎంపిపియస్ ప్రగల్లపల్లిని సందర్శించి విద్యార్థుల యొక్క నైపుణ్యాలను బోధన ద్వారా పెంపొందించాలని ఎంఈఓ టి వెంకటేశ్వరరావు సూచనలు ఇచ్చారు. వాజేడు మండలంలో ఉపాధ్యాయుల యొక్క ఎఫ్ఆర్ఎస్ నందు 100 శాతం నమోదవడం జరిగింది. పిల్లలు యొక్క ఎఫ్ ఆర్ ఎస్ నందు 73.59 శాతం హాజరు అవ్వడం జరిగింది.



## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోండి




**-జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ లలిత...**

**శ్రీరంగాపురం అక్టోబర్ 16 : (మనవార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం ప్రారంభించామని జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ లలిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడంలో భాగంగా 127 తెల్లజాతి పశువులు మరియు 188 నల్లజాతి పశువులకు టీకాలు వేయడం జరిగిందని,ఈ యొక్క ఉచిత గాలికుంటు నివారణ క్యాంపుల కార్యక్రమాన్ని మండల కేంద్రం మరియు వివిధ గ్రామాల పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## భోగ్ బండార్ కార్యక్రమంలోపాల్గొన్నటాస్క్ సి.ఓ.ఓ.



**-సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి....**

**కల్వకుర్తి అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండలం బాలాజీ నగర్ తండాలోరాందడియ దేవాలయప్రాంగణంలో హాథీరాం మహారాజ్ మఠం పరిరక్షణ కార్యక్రమానికి మద్దతుగా ఏర్పాటు చేసిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తదనంతరం మాట్లాడుతూఎంతో గొప్ప ప్రాచీన ప్రసిద్ధి గాంచిన గిరిజనుల ఆరాధ్యులు హాథీరాం బాబా మఠానికి సంబంధించిన వివిధ వార్తల నేపథ్యంలో మఠం పరిరక్షణకై గిరిజన సోదరులు 18వ తారీఖు తిరుపతిలో తలపెట్టిన భోగ్ బండార్ కార్యక్రమం విజయవంతమై హాథీరాం మహారాజ్ మఠం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాలని,హాతీరాం మహారాజ్ ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ గారితో పాటు మాజీ సర్పంచ్ లు బిచ్యా నాయక్,నరేందర్ నాయక్,శివాజీ,రచ్చ శ్రీరాములు,స్థానిక నాయకులు రాజు నాయక్,రెడ్య నాయక్,జైపాల్,రమేష్,రాము నాయక్,పాండు,గణేష్,బద్య లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు,మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పృథ్వీరాజ్ బర్త్‌డేకు ఖలీఫా గ్లింప్స్ గిఫ్ట్




మలయాళ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు ప్రత్యేక సర్‌ప్రైజ్ లభించింది. ప్రస్తుతం ఆయన హీరోగా నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ఖలీఫా' నుంచి మేకర్స్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'ది బ్లడ్‌లైన్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ చిన్న వీడియోలో పృథ్వీరాజ్ 'ఆమిర్ అలీ' అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నట్టు చూపించారు. బ్యాక్‌డ్రాప్‌గా గోల్డ్ మాఫియా ప్రపంచాన్ని ఎంచుకోవడంతో సినిమా యాక్షన్‌తో నిండిన గ్యాంగ్‌ల్యాండ్ డ్రామాగా రూపొందుతోంది. స్టైలిష్ లుక్, రఫ్ అటిట్యూడ్‌తో పృథ్వీరాజ్ స్క్రీన్‌పై కనిపించిన విధానం అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. చిన్న గ్లింప్స్‌లోనే సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రభావం చూపాయి. వైశాఖ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను జిను వి. అబ్రహం, సూరజ్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. జేక్స్ బెజాయ్ సంగీతాన్ని అందిస్తున్నాడు. మాస్ ఎలిమెంట్స్, గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో కూడిన ఈ చిత్రం 2026 ఓనం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. బర్త్‌డే గిఫ్ట్‌గా విడుదలైన గ్లింప్స్ అభిమానుల్లో ప్రీ రిలీజ్ హైప్‌ను మరింత పెంచింది. పృథ్వీరాజ్ కెరీర్‌లో ఖలీఫా మరో పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ సాగా గా నిలుస్తుందనే ఆసక్తి పెరుగుతోంది.

## ఆసీస్‌కు పయనం టీమిండియా ఆస్ట్రేలియాలో

# సిరీస్ కోసం బయలుదేరింది



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో పరిమిత ఓవర్ల సిరీస్‌లో పాల్గొనడానికి భారత జట్టు బుధవారం ఆ దేశానికి పయనమైంది. ఈ సిరీస్‌లో భాగంగా టీమిండియా, ఆసీస్ మూడు వన్డేలు, ఐదు టీ20లలో తలపడనున్నాయి. తొలుత వన్డే సిరీస్ ప్రారంభం కానుంది, మొదటి వన్డే ఈనెల 19న పెర్త్‌లో జరగనుంది. భారత జట్టు రెండు విడతల్లో ఆస్ట్రేలియాకు బయలుదేరింది. రోహిత్, విరాట్ కోహ్లీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్, పేసర్లు అర్ష్‌దీప్, ప్రసిద్ధ్ తదితరులు మొదటి విడతలో వెళ్లగా, ప్రధాన కోచ్ గంభీర్, ఇతర సహాయ సిబ్బంది సాయంత్రం బయలుదేరారు. వన్డే మ్యాచ్‌లకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది, ఎందుకంటే టెస్టులు, టీ20ల నుంచి రిటైర్ అయిన రోహిత్, కోహ్లీలు సిరీస్ తర్వాత 50 ఓవర్ల ఫార్మాట్లకు వీడ్కోలు పలకనున్నారు. ప్రధాన కోచ్ గంభీర్ రోహిత్, కోహ్లీ సత్తా మేరకు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో ఆడగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విమానాశ్రయంలో సరదా సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. వన్డే కొత్త కెప్టెన్ గిల్‌తో రోహిత్ హగ్ చేసుకుని "కొత్త హీరో.. ఎలా ఉన్నావ్?" అని ప్రశ్నిస్తూ నవ్వారు. విరాట్ కోహ్లీ కూడా గిల్‌కు షేక్‌హ్యాండ్ ఇచ్చి, భుజం తట్టి ప్రోత్సహించాడు. ఈ ఘట్టాన్ని బీసీసీఐ వీడియోలో విడుదల చేసింది.

# రిలీజ్‌కి రెడీ అయిన ధురంధర్ టైటిల్ సాంగ్ అభిమానుల్లో భారీ హైప్




రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ధురంధర్' సినిమా ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ చేసింది. నేషనల్ అవార్డు దక్కించుకున్న 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' చిత్రంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు ఆదిత్య ధర్ ఈ సినిమాను డైరెక్ట్ చేయడం వల్ల బాలీవుడ్ ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో రణ్‌వీర్ పాత్రకు స్టైలిష్, రఫ్ లుక్‌ను డిజైన్ చేశారు. ఆ మూడ్‌కే తగినట్టుగా తాజాగా విడుదల చేసిన టైటిల్ సాంగ్ "జోగి" కూడా మాస్ బీట్‌తో అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంది. "నా దిల్ డే పర్దేసీను%ॐ%" అంటూ సాగిన ఈ పాటకు పంజాబీ ర్యాప్ టచ్ ఇవ్వడం వల్ల మ్యూజిక్ లవర్స్ నుంచి కూడా మంచి స్పందన వస్తోంది. రణ్‌వీర్ సింగ్ ఎనర్జీకి తగ్గట్టుగా ఈ సాంగ్‌ను చిత్రీకరించారని సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. విజువల్ ప్రెజెంటేషన్, బ్యాక్‌గ్రౌండ్ సెట్టింగ్స్, గ్యాంగ్‌స్టర్ వాతావరణం కలిపి పాటను ఒక వేరే లెవెల్‌కు తీసుకెళ్లాయి. ఈ సాంగ్ రీల్స్‌లో, షార్ట్ వీడియోలలో ట్రెండ్ అవుతుందని అభిమానులు చెబుతున్నారు. సారా అర్జున్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి టాప్ నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఇంత స్ట్రాంగ్ క్యాస్ట్ ఉన్న ఈ సినిమా బాలీవుడ్‌కు కొత్త యాక్షన్ మాఫియా లెవెల్‌ను తీసుకురావచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జియో స్టూడియోస్‌తో పాటు బి62 స్టూడియోస్ బ్యానర్‌పై జ్యోతి దేశ్‌పాండే, లోకేష్ ధర్, ఆదిత్య ధర్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. టైటిల్ సాంగ్‌తో హైప్ పెరిగిన ధురంధర్ ఇప్పుడు ట్రైలర్ కోసం ఎదురుచూపులు మొదలయ్యాయి. రణ్‌వీర్ ఫ్యాన్స్ అయితే ఈ సినిమాను అతని కెరీర్‌లో మరో మాస్ టర్నింగ్ పాయింట్‌గా చూస్తున్నారు.

# టీమిండియా యువ క్రికెటర్ ను సన్మానించిన మెగాస్టార్ చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశాడు. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సెట్స్‌లో ఈ సమావేశం జరిగింది. ఇటీవల జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత జట్టు విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, యువ క్రీడాకారుడిని అభినందించేందుకు చిరంజీవి ఆయన్ను తన సెట్స్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను చిరంజీవి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న తీరును మెగాస్టార్ ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చిరంజీవిలాంటి అగ్ర నటుడి నుంచి ప్రశంసలు అందుకోవడం పట్ల తిలక్ వర్మ తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. అనంతరం 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్ర బృందం తిలక్ వర్మతో కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకుంది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఇద్దరు ప్రముఖులు ఒకేచోట కనిపించడంతో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకే ఫ్రేమ్‌లో సినీ, క్రీడా రంగాలకు చెందిన ఇద్దరు తారలు కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అహ్మదాబాద్‌లో 2030 కామన్‌వెల్త్ గేమ్స్



న్యూఢిల్లీ: గుజరాత్‌లోని అహ్మదాబాద్ 2030 కామన్‌వెల్త్ గేమ్స్‌కు వేదికగా మారనుంది. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తాము ప్రకటించారు. మంత్రి ప్రకారం, 2030లో జరగనున్న కామన్‌వెల్త్ గేమ్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇది భారతదేశానికి, గుజరాత్ రాష్ట్రానికి గర్వకారణమని ఆయన అన్నారు. ప్రీమియర్ మోదీ విజన్ ప్రకారం, ప్రాధాన్యత ఉన్న మౌలిక సదుపాయాల కుదిర్చడం, క్రీడా ప్రతిభను వెలికి తీసే అవకాశం ఇది అని కూడా పేర్కొన్నారు. భారతదేశం 2036లో ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధమవ్వడానికి, కామన్‌వెల్త్ గేమ్స్ ఒక మంచి ప్లాట్‌ఫామ్‌గా ఉంటుందని మంత్రి చెప్పారు. నవంబర్ 26న స్కాట్లాండ్, గ్లాస్గోలో జరుగనున్న జనరల్ అసెంబ్లీలో ఈ అంశాన్ని చర్చించనున్నారు. భారతదేశం 2010లో ఢిల్లీ వేదికగా కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహించింది. అప్పటి క్రీడలపై కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. మౌలిక సదుపాయాల నిర్మాణంలో జాప్యం, కొన్ని అవినీతి ఆరోపణలు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## ఘనంగా మల్లయ్య పుట్టినరోజు వేడుకలు...



**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):** పొనగంటి మల్లయ్య పుట్టినరోజు వేడుకలు పట్టణంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణం లోని 22 వ వార్డు అంబేద్కర్ కాలనీ లో మాజి సర్పంచి,తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు గుల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యూత్ సభ్యులు ఇల్లందుల శ్రీనివాస్,శశి కుమార్,రవిబాబు,రాజు, సన్నీ,కిషోర్,ఉదయ్,రఫీ,శ్రీకాంత్,మధు,జగన్,షఫీ,విక్కి,గుల్లి ప్రభాకర్,దామోదర్,ముత్తు,అభిరామ్,ధనుష్,విజయ్,ఆదిత్య,కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చింది...

**-కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు...**

**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):**




సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని,జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నమని,ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 18 న బంద్ ను విజయవంతం చేయాలి...

**-బీసీ జేఏసీ సంఘాలు పిలుపు...**

**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):** ఈనెల 18న బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన




జమ్మికుంట బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ కోసం ఈనెల 18న బీసీ జేఏసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా జమ్మికుంట బందును సంపూర్ణంగా విజయవంతం చేయాలని బిసి ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చాణిక్య డిగ్రీ కళాశాల లో బీసీ సంఘాల నాయకుల తో సన్నాహక సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, ఈనెల 18న శనివారం బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన బందుకు సంఘీభావం తెలుపుతూ, జమ్మికుంట పట్టణ పట్టణంలో బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. పట్టణంలోని అన్ని కుల సంఘాలకు చెందిన, అన్ని పార్టీలకు చెందిన, అన్ని వర్గాలకు చెందిన బిసి నాయకులంతా ఒక్క తాటిపై ఉండి బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేయవలసిన ఆవశ్యకత అవసరము ఎంతైనా ఉందన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం లోని వీణవంక జమ్మికుంట ఇల్లందకుంట హుజురాబాద్ మండలాల లో ఉన్నటువంటి వ్యాపార వాణిజ్య వర్గాలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా బందు పాటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్,కాసుల కిరణ్ కుమార్, దాసరి రామ్మూర్తి, ధర్మల శంకర్, బండి ప్రభాకర్, గుడిమల్ల బలరాం, రాంబాబు, మల్లికార్జున్, ఆకుల పోచయ్య, ఆవుల తిరుపతి, రావుల అశోక్, బూరుగుపల్లి నాగరాజు, కొమ్ము నరేష్, కైలాసకోటి గణేష్, చుక్క భాస్కర్, రాజమౌళి, పూసాల శ్రీనివాస్, అనుదీప్, రాకేష్, శ్రీనివాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ మండల పరిధిలో పోషణ మాస ఉత్సవాలు....



**వేములవాడ అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి)** ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో పోషణ మాసము సందర్భముగా గురువారం రోజున అర్బన్ వేములవాడ మండలం మారుపాక రైతువేదిక భవనములో పోషణ మహా పోగ్రాం నిర్వహించడము జరిగినది ఈ కార్యక్రమంలో 15 మంది గర్భిణీలకు శ్రీమంతాలు చేయడమైనది. 5 గురు పిల్లలకు అన్నప్రసన కార్యక్రమము ప్రిస్కూల్ పిల్లలకు అక్షరభ్యాసము కార్యక్రమము చేయడము జరిగినది ఈ కార్యక్రమములో సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ అంజమ్మ పోషన్ అభియాన్ రాజుకుమార్ సిరిసిల్ల డి డబ్లయు ఆఫీస్ నుండి డి హబ్ దేవిక చైల్డ్ లాయిన్ సాయిరాం మారుపాక సబ్ సెంటర్ ఏఎన్ఏం సుజాతగా ఆశా వర్కర్ అర్బన్ సెక్టారు మరియు నాంపల్లి సెక్టారు అంగన్వాడీ కేంద్రల టీచర్లు అందరు గర్భిణీలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన చల్మెడ...



**వేములవాడ అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి)** వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గుడిసె సదానందంను గురువారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు రామతీర్థపు రాజు ,నిమ్మశెట్టి విజయ్ ,గోష్కుల రవి ,సిరిగిరి రాంచందర్,గోలి మహేష్,జోగిని శంకర్,వెంకట్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,సత్తిరెడ్డి,నీరటి మల్లేశం,సందీప్,పందుల శ్రీనివాస్,ఆసద్,రాకేష్,రావికంటి,దేవరాజు,చింతపంటి సాయి,సుంకపాక రాజు పాల్గొన్నారుతదితరులున్నారు.

## భక్తులకు రాజన్న దర్శనం నిరంతరంగా కొనసాగాలి

**వేములవాడ అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి)** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం నిరంతరంగా కొనసాగాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.లిగురువారం ఆయన



నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న ప్రకటనలు భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం ఎల్‌ఈడీ స్క్రీన్‌పై చూపిస్తామని, ప్రచార రథంపై దేవుడిని చూపిస్తామని చెబుతున్నారు..ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా? ఇది ఏ విధమైన ఆలోచన?" అని ప్రశ్నించారు.భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, జాతరలు ముఖ్యంగా సమ్మక్క -సారక్క, మహాశివరాత్రి వరకు ఆలయాన్ని మూసివేయకుండా దర్శనం నిరంతరంగా కొనసాగించాలన్నారు.రాజన్న ఆలయం చుట్టుపక్కల 5 వేలకుపైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి సాగిస్తున్నారు. ఆలయం మూసివేతతో వారి జీవితాలు దెబ్బతింటాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులు చేసి షాపులు నడుపుతున్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక కష్టాల్లో పడతారు అని ఆందోళన వ్యక్తం చేశారు.మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ, రాజన్న ఆలయం పురాతన కట్టడం కావడంతో కాంక్రీటు నిర్మాణాలు కాకుండా కృష్ణ శిలలతో రాతి కట్టడాలే నిర్మించాలని సూచించారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ నల్లరాతితో అద్భుతంగా నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు . అలాగే రాజన్న ఆలయాన్నీ ఆ శైలిలోనే అభివృద్ధి చేయాలి అన్నారు.అదే విధంగా ఆలయ విస్తరణలో భూసేకరణ సమయంలో ఒక్కో ఎకరాకు రూ.93 లక్షల పరిహారం చెల్లించి 35 ఎకరాల మేర విస్తరణ జరిపినది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలోనేనని గుర్తు చేశారు.ఆలయ అభివృద్ధి ఎంత వ్యయంతో జరుగుతుందో, ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. భక్తుల సౌకర్యాలకే ప్రాధాన్యం ఇవ్వాలి, ముందుగా క్యూ కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు నిర్మించండి. గర్భగుడిలో పిల్లర్లు తీయడం, పెద్ద మెషిన్లతో తవ్వకాలు చేయడం వల్ల ఆలయానికి పగుళ్లు వస్తే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నించారు.జాతరలను దృష్టిలో ఉంచుకుని మూడు నెలల తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. రాజన్న దర్శనం భక్తులకు నిరంతరంగా కొనసాగిస్తూ వారి మనోభావాలను కాపాడాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం, అని చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, నాయకులు కటకం మల్లేశం, గణేష్, వెంకట్ రెడ్డి, హింగే కుమార్, సందీప్, సాయి, రఫీ, గోపి, మధు, అరుణ్, తంపుల సుమన్, పసుల అంజి, అర్బన్ నాగుల రాము గౌడ్, రెహమాన్, సయ్యద్, నాయకులు రమేష్ రావు, ప్రతాప్ తదితరులున్నారు.

## బంద్ ఫర్ జస్టిస్ ని జయప్రదం చేయండి

**హనుమకొండ అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి):** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించటానికి అక్టోబర్ 18 న బీసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని వరంగల్ బీసీ సంఘాల నాయకులు




పిలుపునిచ్చారు.హన్మకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గిపోవడం ఉన్న రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని అభిప్రాయపడినారు. స్థానిక సంస్థలలో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే 2019లో 23 శాతానికి తగ్గినాయి కానీ రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డుపడటం అంటే సామాజిక న్యాయానికి సహజ న్యాయానికీ అడ్డుపడటమే అని అభిప్రాయపడినారు.బీసీ నాయకులు ధారబోయిన సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టకుండా పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా చట్టపరంగా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కూడా రిజర్వేషన్ల సాధనకి సహకరించాలని డిమాండ్ చేసినారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లను కల్పించి తొమ్మిదో షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేసినారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ఎదునూరి రాజమౌళి మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధన కోసం అక్టోబర్ 18 న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్ కి రాజకీయ పార్టీలు వ్యాపార వర్గాలు విద్యాసంస్థలు సహకరించాలని విద్యార్థులు కార్మికులు, బీసీ సంఘాలు కుల సంఘాలు బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు.18 న బంద్ లో భాగంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకి అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు

## ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ అక్టోబర్ 16(మనవార్త ప్రతినిధి):** జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను




తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఐఎంఏ, తానా,గైనకాలజిస్ట్ అసోసియేషన్,డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని,ఫిజియోథెరపి అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు క్లినిక్ లు,ఆసుపత్రుల ఏర్పాటు,నిర్వహణ, అనుమతులు,ఫీజుల పట్టిక,ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్,తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు,క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహించడంలో అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిల వద్ద సరైన పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు చూసుకోవాలన్నారు.కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని,ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి పి సి బి మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులు,క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీ లో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యే విధంగా పెద్ద అక్షరాల క్యాపిటల్ లెటర్స్ తో చీటీలో వైద్యులు తప్పనిసరిగా రాయలన్నారు.ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల రుసుమును తెలియజేసే విధంగా ఛార్జీల పట్టిక ప్రదర్శించాలన్నారు.సమావేశంలో చర్చించిన విధంగా ఛార్జీ ల పట్టిక ప్రదర్శనతో పాటు,క్యాపిటల్ లెటర్స్ తో ప్రిస్క్రిప్షన్ రాసే విధంగా ఐఎంఏ, తానా అసోసియేషన్ల సభ్యులకు తెలియజేస్తామని ఆ అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ కు సమాధానమిచ్చారు.ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జిమ్ సెంటర్లు,అవసరమైన ఇతర చోట్ల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడానికి అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్యాంశాలకు సంబంధించి ప్రజలు,విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ విషయమై అసోసియేషన్ లప్రతినిధులు స్పందిస్తూ ఆరోగ్య అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటామని తెలియజేశారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ఎక్స్ రేలు నిర్వహించిన అలాగే న్యూట్రిషన్ కిట్లు అందించిన ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాధిక, ఐడిఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్,డెమో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాది బీమా మహేష్‌ను సన్మానించిన సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ...



**వేములవాడ అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి)** న్యాయవాది బీమా మహేష్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.ఎం. (LL.M.) సీటు సాధించిన సందర్భంగా, వేములవాడ సీనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏజీపీ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో నిరంతర విద్య, ఉన్నత స్థాయి నైపుణ్యాల ఆవశ్యకతను చాటి చెప్పారు. ఉన్నత విద్యకు బీమా మహేష్ చేసిన కృషి తోటి న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్ట్ ఏజీపీ పుప్పాల భానుకృష్ణ, న్యాయవాది హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కు నాలుగు రోజులు సెలవు...



**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):** వ్యవసాయ మార్కెట్ కు నాలుగు రోజులపాటు సెలవులు ఉంటాయని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం తెలిపారు. ఈనెల 18, 19 న సాధారణ సెలవులు,20 దీపావళి పండగ,21 అమావాస్య సందర్భంగా సెలవులు వున్నట్లు తెలిపారు.తిరిగి 22వ తేది నుండి మార్కెట్ లో క్రయా విక్రయాలు కొనసాగుతాయి.కావున రైతులు గమనించి సెలవులలో వ్యవసాయ ఉత్పత్తుల ను మార్కెట్ యార్డుకు తేవద్దని తెలిపారు.

## 18న జరిగే 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు టీజేఎస్ సంపూర్ణ మద్దతు

**–అరికిల్ల స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళా జన సమితి...**

**–అరికిల్ల భానుచందర్,తెలంగాణ జన సమితి యువజన విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు....**



**జమ్మికుంట, అక్టోబర్ 16( మన వార్త ప్రతినిధి):** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'– (బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు టీజేఎస్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళా జన సమితి అరికిల్ల స్రవంతి,జన సమితి పార్టీ యువజన విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అరికిల్ల భానుచందర్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని, దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదని శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలని, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. 18 న జరిగే బంద్ కు ప్రజాస్వామికవాదు లందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు పలుకాలని వారు విజ్ఞప్తి చేశారు.

## హర్యానా డీజీపీపై కఠిన చర్యలు తీసుకోవాలి బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్

**వేములవాడ అక్టోబర్ 16 (మన వార్త ప్రతినిధి)**

హర్యానా క్యాడర్‌లో సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పురన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన హర్యానా డీజీపీపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సేన ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని బహుజన సేన కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "పురన్ కుమార్ తన సుదీర్ఘ సేవల ద్వారా హర్యానాలో ప్రశంసలు పొందిన అధికారి. పురాన్ కుమార్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో అతనిపై కుల అహంకారంతో హర్యానా డీజీపీ కక్ష సాధిస్తూ మానసికంగా హింసించాడు. ఇలాంటి పరిస్థితులలో పురన్ కుమార్ తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితికి చేరారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే భారత దేశంలో కుల వ్యవస్థ వలన దళిత సామాజిక వర్గం ఎంత ఉన్నతమైన స్థానంలో ఉన్నప్పటికీ వివక్షతను ఎదుర్కోవాల్సి ఉంటదని ఎంతో ఆవేదన చెంది ఎన్నో పోరాటాలు చేసి భారత రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించినప్పటికీ, నేటికీ ఇలాంటి కుల వివక్షతో హత్యలు మరియు ఆత్మహత్యలు జరగడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని, ఇది కేవలం ఒక వ్యక్తిగత విషాదం మాత్రమే కాక, నేటికి ఉన్నతమైన స్థానం నుండి కింద స్థాయి వ్యవస్థ వరకు అడుగడుగున దళిత అధికారులు కులపరమైన వివక్షను ఎదుర్కొంటున్నారు అనడానికి ఈ సంఘటన నిదర్శనమని అన్నారు. హర్యానా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి హర్యానా డీజీపిని సస్పెండ్ చేయడంతో పాటు, విచారణ జరిపి శిక్షించాలనే డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బహుజన సేన కార్యకర్తలు 'జస్టిస్ ఫర్ పురన్ కుమార్' నినాదాలతో ఆందోళన చేపట్టారు.



## హైకోర్టు తీర్పును సవాల్ చేస్తు సుప్రీం కోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీం కోర్టు విచారించి కొట్టివేయడం బాధాకరం

**–పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్–ఉత్తర తెలంగాణ....**



**వేములవాడ అక్టోబర్ 16 ( మన వార్త ప్రతినిధి )** హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ,సుప్రీం కోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీం కోర్టు నేడు విచారణ జరిపి కేసును కొట్టివేయడం బాధాకరమని, కోర్టుల్లో తీర్పులు అనుకూలంగా రాకున్నప్పటికి బీసీ వర్గాలు నిరాశ, నిస్పృహ,చెందక,పట్టుదలతో,ఐక్యమత్యంతో,బీసీలకు రాజకీయంగా, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషనల్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా అమలు జరిగే వరకు కోర్టులతో న్యాయపోరాటం,కేంద్రంతో రాజకీయ పోరాటం చేస్తూనే ఉంటామని,బీసీ జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా బీసీ వాటా,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బడ్జెట్లో బీసీల కోటా సాధించెంత వరకు శ్రమిస్తూనే ఉంటామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు.రిజర్వేషన్లు 50 శాతం మించరాదని 2011లోనే సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ, రాష్ట్ర జనాభాలో 9 శాతం లేని EWS వర్గాలకు 10 రోజుల్లో 10 శాతం రిజర్వేషన్లను కేంద్రం కల్పిస్తే బీసీలు అడ్డుపడలేదని, రాష్ట్ర జనాభాలో 57.6 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేస్తే,కోర్టుల ద్వార అడ్డుకోవడం బీసీ వ్యతిరేకులకు ఎలా న్యాయమగునని నరేందర్ ప్రశ్నించారు.నేడు సుప్రీం కోర్టు స్పెషల్ లీవ్ పిటిషన్ ను కొట్టివేస్తూ,పాత రిజర్వేషన్లతో ఎన్నికలు ఎప్పుడైన జరుపుకోవచ్చని చేసిన సూచనలను,రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకుండా,తమిళనాడు తరహాలో కొత్త రిజర్వేషన్లతో, చట్టబద్ధంగా,శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు.

## బక్కతట్ల గట్టయ్యకు ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్



**సీతంపేట వాసి గట్టయ్య యాదవ్ కు కామర్స్ లో డాక్టరేట్**

**ఇల్లందకుంట:** మండలంలో ని సీతంపేట గ్రామానికి చెందిన బక్కతట్ల గట్టయ్య ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ డి. చెన్నప్ప పర్యవేక్షణలో ఈ– నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ఇన్ తెలంగాణ – ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై గట్టయ్య చేసిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ అధికారులు ఆయనకు పి హెచ్ డి పట్టాను ప్రధానం చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుతం గట్టయ్య హనుమకొండలోని భీమారంలో ఎన్ ఆర్ ఐ జూనియర్ కళాశాల లో డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తెడ్ల ఓదెలు, మాజీ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజం వెంకటస్వామి తో పాటు విద్యావంతులు ముడతనపల్లి మధుసూదన్ దాసరి కుమారస్వామి, మేకల కృష్ణ బక్కతట్ల బిక్షపతి,మేకల గణేష్ తెడ్ల బాబయ్య బకతట్ల రవీందర్, లు గట్టయ్య ను అభినందించారు.

## హత్యాయత్నం కేసు నమోదు,నిందితుడు అరెస్ట్...





**–సిరిసిల్ల రూరల్ సిఐ కే.మొగిలి...**

**–ఎస్సై సిరిసిల్ల అశోక్....**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 15 (మనవార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో గురువారం ఉదయం గొడవలు తీవ్రంగా మారిన ఘటనలో జక్కుల శ్రీనివాస్(గ్రామస్తుడు)ను..అదే గ్రామానికి చెందిన నక్క రవి అనే వ్యక్తి హింసాత్మకంగా దాడి చేసినాడు.ఇద్దరి మధ్య గత కొంతకాలంగా డబ్బుల సమస్యలు ఉన్నాయని,దీని వల్ల పంచాయతీ సమావేశాలు కూడా జరిగాయని పోలీసులు తెలిపారు.నక్క రవి జక్కుల శ్రీనివాస్ ను చంపాలనుకుంటూ కూరగాయల కత్తిరించే చాకుతో దాడి చేయగా,శ్రీనివాస్ చేతికి గట్టి గాయాలు అయ్యాయి.బాధితుడు జక్కుల శ్రీనివాస్ ఫిర్యాదు చేయడంతో,ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.తదుపరి చర్యలలో,సిరిసిల్ల రూరల్ సీఐ కే. మొగిలి నిందితుడు అనే నక్క రవి నీ అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

## పిత్తాశయంలో రాళ్లు ఎందుకు ఏర్పడతాయో





ఆరోగ్యమే మహాభాగ్యం.. అందుకే ఆరోగ్యంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ప్రస్తుత కాలంలో ఎన్నో వ్యాధులు వెంటాడుతున్నాయి. కావున.. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.. మన శరీరంలో కొన్ని ప్రత్యేక అవయవాలు ఉన్నాయి.. వాటి పనితీరు ఏ మాత్రం మందగించినా లేదా వాటికి ఆటంకం ఏర్పడినా వ్యక్తి తట్టుకోవడం కష్టం.. అటువంటి అవయవాల్లో పిత్తాశయం ఒకటి.. జీర్ణవ్యవస్థలో పిత్తాశయం ఒక ముఖ్యమైన భాగం. ఇది పిత్త వాహిక ద్వారా కాలేయం.. చిన్న ప్రేగులకు అనుసంధానించబడి ఉంటుంది. కొవ్వును జీర్ణం చేసే ఒక ప్రత్యేక రకం ఎంజైమ్ కాలేయంలో ఉత్పత్తి అవుతుంది. దీనినే పిత్తం అంటారు. కాలేయం నుంచి ఇది పిత్త వాహిక ద్వారా గాల్ బ్లాడర్‌లో జమ అవుతుంది.ప్రస్తుతకాలంలో పిత్తాశయంలో రాళ్లు చాలా సాధారణ వ్యాధిగా మారాయి. చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ఇది జరుగుతుంది. సాదారణంగా స్టోన్ గురించి వినగానే ప్రజలు చాలా తరచుగా భయాందోళనలకు గురవుతారు. రాళ్లకు సకాలంలో చికిత్స చేస్తే, మీరు ఈ వ్యాధిని వదిలించుకోవచ్చు. కానీ పదే పదే నిర్లక్ష్యం చేస్తే అది తీవ్రమైన వ్యాధిగా రూపం దాల్చుతుంది. ఆహారంలో ఉన్న కొవ్వును జీర్ణం చేయడానికి, పిత్త వాహిక పిత్తాశయం ద్వారా చిన్న ప్రేగులోకి వెళుతుంది. కొన్నిసార్లు ఈ పిత్తాశయం (గాల్ బ్లాడర్) లో రాళ్లు క్రమంగా ఏర్పడటం ప్రారంభిస్తాయి. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పిత్తాశయంలో కాల్షియం, మినరల్స్ చేరడం వల్ల రాళ్లు ఏర్పడటం ప్రారంభమవుతుందని చాలా మందికి అపోహ ఉంది. కానీ చాలా పరిశోధనలు దీనిని పూర్తిగా కొట్టిపారేస్తున్నాయి. పరిశోధనల ప్రకారం.. గాల్ బ్లాడర్‌లో కొలెస్ట్రాల్ అధికంగా చేరడం వల్ల రాళ్ల సమస్య ఏర్పడుతుంది. 40 ఏళ్లు పైబడిన మహిళలు, ముఖ్యంగా అధిక బరువు ఉన్న వారిలో పిత్తాశయంలో రాళ్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక అనారోగ్యం తర్వాత రాళ్ల సమస్య తరచుగా సంభవిస్తుంది. పిత్తాశయం నుంచి రాళ్ళు పిత్త వాహికలోకి ప్రవేశిస్తే.. అది కామెర్లు.. ప్యాంక్రియాస్‌లో వాపు వంటి తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. ఈ వ్యాధికి ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చు.